# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 127 | హైదరాబాద్ | గురువారం 06-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00




12లో

## న్యూయార్క్ సిటీ మేయర్ గా జోహ్రాన్ మమ్దానీ గెలుపు

## నేటి భారతం

- తల్లిదండ్రులు లేని పిల్లలు కాదు.. ప్రేమ చూపించని సమాజమే నిజమైన అనాధల తల్లిదండ్రులు.
- ప్రతి అనాధ కళ్లలో ఒక కల ఉంది.. ఆ కల నెరవేర్చడం ప్రతి మనిషికి నిజమైన పరీక్ష
- వారి చేతిలో బొమ్మలు లేవు, కానీ హృదయంలో ఆశ ఉంది
- అనాధ పిల్లవాడి చిరునవ్వు, మన దయకు సాక్ష్యం
- శరీరానికి పరిమితులు ఉన్నా, మనసుకు లేవు
- వికలాంగత కాదు అడ్డంకి.. మన దృష్టికోణమే అసలు బలహీనత
- వారి లోపాలను చూడకండి, వారి ధైర్యాన్ని నేర్చుకోండి
- వికలాంగులు కాదు వారు.. మనకంటే ఎక్కువ బలమైన వారు
- వృద్ధులు మన కుటుంబ చరిత్ర, వారి ఆశీర్వాదం మన భవిష్యత్తు.. వారి చేతులలో ఉన్న ముడతలు, త్యాగాల కథలు చెబుతాయి.
- వృద్ధులను గౌరవించడం అంటే కాలాన్ని గౌరవించడం.
- వారికి తోడుగా ఉండడం కర్తవ్యమేగాక మనసుకు ఆహ్లాదం.

– బోయినపల్లి రమణా రావు,
సీనియర్ జర్నలిస్ట్..

### బీజేపీలో బీఆర్ఎస్

# విలీనమయ్యే పరిస్థితి ఉంది

### ఈ విషయాన్ని కవిత చెప్పారు: రేవంత్ రెడ్డి



11లో

- బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి
- జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి

# విరాట్ కోహ్లీ 37వ పుట్టినరోజు..

- యువరాజ్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ తదితరులు శుభాకాంక్షలు
- ఒకసారి రాజు అంటే ఎప్పటికీ రాజుగానే ఉంటాడంటూ యువరాజ్ ట్వీట్
- రాబోయే తరాలకు స్ఫూర్తిస్తూనే ఉంటాడని యుజ్వేంద్ర చాహల్ ట్వీట్




11లో

# ఆనాధలు, పసిపిల్లల ప్రాణాలతో వికృత ఆట..



12లో


హై ద రా బా ద్ నగరంలో ఐటీ, విద్య, వైద్యం, వినోదం, వాణిజ్యం అన్ని రంగాల్లో వేగంగా ఎదుగుతోంది.. కానీ ఈ మహానగరం మరో భయానక వాస్తవాన్ని తన కడుపులో దాచుకుంటోంది. మూగగా కన్నీరు కారుస్తోంది.. ఏదిక్కూ లేని అనాధల జీవితాలకు నిలయమైపోతోంది.. నగరంలోని వీధులు, ట్రాఫిక్ సిగ్నల్స్, దేవాలయాల చుట్టుపక్కల, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు భిక్షాటనకు వేదికలుగా మారిపోయాయి.. ఈ భిక్షగాళ్లలో పెద్దలతో పాటు చిన్నారులు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఎక్కువగా కనిపిస్తున్నారు. కానీ వీరందరూ స్వచ్ఛందంగా భిక్షాటనకు దిగుతున్నారా..? లేక ఎవరో నిర్వహించే "బెగ్గింగ్ మాఫియా" చేతుల్లో బలైపోతున్నారా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు మరింత ముదురుతున్నాయి. అమాయకులైన దిక్కులేని వారి రక్తాన్ని పీలుస్తూ కోట్ల రూపాయలు వెనుకేస్తున్న ఈ మాఫియాను అరికట్టడం సాధ్యం కావడం లేదా..? లేక మాకూ డబ్బులు వస్తున్నాయి కదా..? అని ప్రభుత్వ పెద్దలు, రక్షణ శాఖలు నిమ్మకుండిపోతున్నాయా..? పలు దేశాల్లో అడుక్కోవడం నిషేధించారు.. కానీ మనదేశంలో రోజు రోజుకూ ఈ దారుణ పరిస్థితి వేళ్ళూనుకునిపోతోంది.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు భిక్షాటన నిర్మూలనకు నాడు కట్టినా ఈ మాఫియా చేతిలో చిక్కుకుని విల విల లాడిపోతున్నాయి.. అనాథలైన పిల్లలను సేకరించడం వారిని వికలాంగులుగా మార్చివేయడం రోడ్లమీదకు వదిలేయడం జరుగుతోంది.. ఇటీవల మరో కొత్త తరహా పద్ధతిని ఎంచుకుంటున్నారు ముష్కరులు.. ఏదోఒక సంస్థను స్థాపించి, దానికి స్వచ్ఛంద సంస్థగా కలరింగ్ ఇస్తూ.. అందమైన అమ్మాయిలకు డబ్బాలు అప్పజెప్పతూ విరాళాలు అంటూ వీధుల్లోకి పంపిస్తున్నారు.. పొద్దుటే ఇలాంటి అమ్మాయిలను కార్లలో తీసుకుని వచ్చి బయట దింపడం, సాయంత్రం కాగానే తీసుకెళ్లడం జరుగుతోంది.. ఇలాంటి దారుణ వ్యవహారాలకు చెక్ పెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

### ఢిల్లీ వాయు కాలుష్యం..

# భారత్‌కు సహాయం చేసేందుకు సిద్ధమన్న చైనా

- ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో 400 పాయింట్లు దాటిన గాలి నాణ్యత సూచి
- గాలి నాణ్యత దిశగా గణనీయ విజయాలు సాధించిన చైనా

11లో



11లో

### అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు..

# గూగుల్ సంచలన ప్రకటన!

- అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు గూగుల్ శ్రీకారం
- 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో కొత్త పరిశోధన కార్యక్రమం
- సౌరశక్తితో పనిచేయనున్న టీపీయూ ఆధారిత శాటిలైట్లు
- 2027 నాటికి రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగం
- ఏఐ భారీ విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ మార్గం
- భూమిపై వనరుల భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం




భారత శక్తి

# దిగొస్తున్న అగ్రరాజ్యం...

రాబోయే పదేళ్లలో రక్షణ రంగంలో సహకారం పెంపొందించుకోవడానికి వీలైన మౌలిక విధానంపై భారత్, అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మధ్య కౌలాలంపుర్‌లో జరిగిన సమావేశం తర్వాత ఈ ఒప్పందాన్ని ప్రకటించారు.'ఈ ఒప్పందం సమన్వయం, సమాచార మార్పిడి, సాంకేతిక సహకారాన్ని పెంపొందిస్తుంది. ప్రాంతీయ స్థిరత్వాన్ని పెంచుతుంది. సంఘర్షణలు పెరగకుండా నివారిస్తుంది' అని పీట్ హెగ్సేత్ ఎక్స్‌లో రాశారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, భారత్‌పై 50 శాతం సుంకాలు విధించాక, ఉద్రిక్తంగా మారిన సంబంధాలను చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నవేళ, రెండుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి తుదిరూపు ఇచ్చే ప్రయత్నాల్లో ఉన్న సమయంలో ఈ ఒప్పందం కుదిరింది.ట్రంప్ టారిఫ్‌లలో రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా విధించిన 25 శాతం కూడా కలిసి ఉంది.'ఇప్పటికే బలంగా ఉన్న మన రక్షణ భాగస్వామ్యంలో ఈ ఒప్పందం ఒక కొత్త శకానికి నాంది పలుకుతుంది. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ అనేది మూల స్తంభంగా ఉంటుంది. స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని సురక్షితంగా మార్చడానికి ఈ ఒప్పందం చాలా ముఖ్యం' అంటూ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ఒప్పందం గురించి సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రెండు దేశాల మధ్య టారిఫ్ వివాదాల ప్రభావం గురించి యురేషియా గ్రూప్ థింక్ ట్యాంక్ ప్రమిత్ పాల్ చౌధరీని బీబీసీ ప్రతినిధి షెర్లిన్ మోలాన్ ప్రశ్నించారు.'ఈ ఒప్పందం ఈ ఏడాది జులై-ఆగస్టులో పూర్తి కావాల్సింది. కానీ, పాకిస్తాన్‌తో సంఘర్షణను ముగించానంటూ ట్రంప్ చేసిన ప్రకటనలపై భారత్ అసంతృప్తి చెందడం వల్ల అది ఆలస్యమైంది' అని ప్రమిత్ పాల్ అన్నారు.రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాల శ్రేణిలో ఇది తాజా ఒప్పందమని ప్రమిత్ పాల్ వ్యాఖ్యానించారు.'ఈ ఒప్పందం రెండు దేశాల సైన్యాల మధ్య సమన్వయాన్ని పెంచుతుంది. భారత్‌కు సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. రక్షణ రంగంలో రెండు దేశాల సైన్యాలు కలిసి పనిచేయడం సులభమవుతుంది' అని ఆయన అన్నారు.ఇటీవలి కాలంలో భారత్, అమెరికా తమ రక్షణ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించారు. ట్రంప్‌తో జరిగిన చర్చల్లో రక్షణ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.భారత్‌కు సైనిక సామగ్రి విక్రయాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతానని, దీంతో భారత్‌కు ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలు లభించే మార్గం తెరుచుకుంటుందని ట్రంప్ అన్నారు.కానీ అప్పటి నుంచి, రష్యా నుంచి చౌకగా భారత్ చమురును కొనడం, రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల రక్షణ సంబంధాలు ట్రంప్ ప్రభుత్వానికి ఆందోళన కలిగించే అంశాలుగా మారాయి.రెండు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ఎంత ముఖ్యమైనదని సనా హాష్మీని ఆయన అడిగారు.'ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ట్రంప్ ట్వీట్లకు, ఆయన సోషల్ మీడియా కార్యకలాపాలకు మనం చాలా ప్రాముఖ్యం ఇస్తున్నామని అనుకుంటున్నా. వీటి ఆధారంగానే మనం భారత్-అమెరికా సంబంధాలను అంచనా వేస్తున్నాం. రెండు దేశాల మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడిందని చెబుతున్నాం. ఎవరైనా ఒక నాయకుడి మూలంగా ఒక రెండు దేశాల సంబంధాలు పెద్దగా ప్రభావితం కావు. ట్రంప్ పదవీకాలం ముగిసిన తర్వాత ఇప్పుడున్న పరిస్థితి మారుతుంది' అని సనా హాష్మీ అభిప్రాయపడ్డారు.దక్షిణ కొరియాలో డోనల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమయ్యారు.చైనాపై విధించిన 'ఫెంటానిల్ టారిఫ్' లను కుదిస్తున్నట్లు ఆ సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ షీ జిన్‌పింగ్ కలుసుకున్నప్పటికీ వారిద్దరి మధ్య సంబంధాలు సానుకూల దిశలో వెళ్తున్నాయని మనం చెప్పలేం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్ సహాయం చాలా అవసరం. ఇప్పటికీ అమెరికా దృష్టిలో భారత్ ప్రాధాన్యం చెక్కుచెదరకుండా అలాగే ఉంది.భారత్ పట్ల అమెరికా ఇప్పటికీ సానుకూలంగా ఉందని చెప్పడానికి తాజాగా కుదిరిన ఈ ఒప్పందమే నిదర్శనం. సుంకాల వివాదం, రష్యాతో భారత్ సంబంధాల తర్వాత కూడా భారత్‌తో అమెరికా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ట్రంప్ ఏం చెప్పినా రెండు దేశాల మధ్య రక్షణ సంబంధాలు పెరుగుతూనే ఉంటాయి. ఈ ఒప్పందం భారత్ కంటే అమెరికాకే చాలా ముఖ్యమని భావిస్తున్నా' అని సనా హాష్మీ అన్నారు.రష్యా ఇప్పటికీ భారత్‌కు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. అయితే, భారత్ ఆయుధాల్లో వైవిధ్యాన్ని, దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నందున భారత రక్షణ కొనుగోళ్లలో రష్యా వాటా క్రమంగా తగ్గుతోంది.అమెరికా నుంచి చమురు, రక్షణ కొనుగోళ్లను పెంచడానికి సిద్ధంగా ఉన్నట్లు భారత్ ఇటీవల సంకేతాలు ఇచ్చింది.ప్రస్తుతం భారత్, అమెరికా అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో నిమగ్నమై ఉన్నాయి. నవంబర్‌లో ఒక ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చాలా కాలంగా దీనికోసం ఎదురుచూస్తున్నాయి.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 'శిక్ష'గా అభివర్ణిస్తూ ఈ ఏడాది ఆగస్టులో భారత దిగుమతులపై అమెరికా 50% సుంకం విధించింది.భారత్ ఈ విషయంలో జాగ్రత్తగా స్పందించింది. దేశీయ వినియోగదారుల ప్రయోజనాల కోసమే చమురు కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొంది.రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ అతి త్వరలో గణనీయంగా తగ్గిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తనతో చెప్పారని ఇటీవలి కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సార్లు అన్నారు.భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు. నిరుడు రష్యా నుంచి 52.7 బిలియన్ డాలర్ల విలువైన ముడి చమురును కొనుగోలు చేసింది.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది



విజయవాడ, నవంబర్ 5, (న్యూస్ పల్స్)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

## 4 7 కోట్లు.. 55 మీటర్లు..

# 100మందిని ఒకేసారి ఆపగలిగే దృఢత్వం

విశాఖపట్టణం, నవంబర్ 5

భవిష్యత్తులో ఏ ఇజమూ ఉండదు.. కేవలం టూరిజం మాత్రమే ఉంటుంది " అని ఏపీ సీయం చంద్రబాబు పదే పదే చెబుతుంటారు. దాని తగ్గట్టే ఆంధ్రప్రదేశ్లో టూరిజం ప్రాజెక్టులు చాలానే పట్టాలు ఎక్కాయి. కొన్ని ప్రభుత్వమే చేపడుతుంటే మరికొన్ని పీపీపీ మోడల్ లో తయారవుతున్నాయి. అయితే మాటల్లో చెప్పినంత వేగంగా ఇవి రియాల్టీ లోకి రావడం లేదు. చాలా విషయాల్లో కమ్యూనికేషన్ గ్యాప్ బలంగానే ఉంది. అలాంటి వాటికి ఉదాహరణ వైజాగ్ లోని కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్. నెలల క్రితమే తయారైన ఈ బ్రిడ్జ్ ఇప్పటికీ ఓపెన్ కాకపోవడం వైజాగ్ వాసుల్లో అసహనాన్ని రేకెత్తిస్తోందిభారతదేశంలోనే ఇంకెక్కడా లేని అతి పెద్ద కేంటి లివర్ గ్లాస్ బ్రిడ్జ్ విశాఖలో రెడీ అయిందనే వార్త ఒక్క వైజాగ్ వాసులకే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లోని టూరిస్టులకు చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది. కైలాసగిరి కొండ అంచు పై నుండి గ్లాస్ బ్రిడ్జిపై నడుస్తూ పర్వతం,లోయ, అడవి,సముద్రం ఇలా విభిన్నమైన ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశం ఈ గ్లాస్ బ్రిడ్జ్ ఇస్తుందని అందరూ ఉప్పొంగి పోయారు. మొదట్లో ఆగస్టు 15 టైమ్ కి రెడీ అవుతుందని భావించినా పనులు ఆలస్యం వల్ల సెప్టెంబర్ లో ప్రారంభిస్తామన్నారు.వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? సెప్టెంబర్ 25 కి బ్రిడ్జి ఓపెన్ అవుతుందని వార్తలు కూడా వచ్చాయి. తర్వాత అక్టోబర్ వచ్చింది, దసరా, దీపావళి కూడా వెళ్లిపోయాయి. నవంబర్ నెల కూడా వచ్చేసింది. అయినప్పటికీ ఈ స్కైవాక్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఎప్పుడు అనేది తెలియక వైజాగ్ వాసులు అయోమయంలో పడ్డారు. టూరిజం పరంగా ఎంతో పొటెన్షియల్ ఉన్న వైజాగ్ లో ఈ గ్లాస్ బ్రిడ్జ్ పెద్ద అట్రాక్షన్ అవుతుందని అందరూ భావిస్తున్నారు. ఏడు కోట్లు ఖర్చుపెట్టి 55 మీటర్ల పొడవున ఈ గ్లాస్ బ్రిడ్జ్ ని నిర్మించారు. కేరళ లో ఇలాంటి బ్రిడ్జ్ ఇంకొకటి ఉంది కానీ దాని పొడవు 38 మీటర్లే. ఇదే ఏడాది మిజోరామ్ లో కూడా ఐజ్వాల్ స్కై వాక్ పేరుతో ఒక గ్లాస్ బ్రిడ్జ్ ఓపెన్ చేశారు కానీ దాని పొడవు 10 మీటర్లే. ఎలా చూసినా విశాఖపట్నం లోని స్కై వాక్ బ్రిడ్జ్ దేశం లోనే చాలా పెద్దది. 250ఎఎ వేగం తో వీచే గాలులను సైతం తట్టుకునేలా దీన్ని నిర్మించినట్టు చెబుతున్నారు.

ఎఓఖీఆం ఈ నిర్మాణన్ని సూపర్ వైజ్ చేస్తుండగా కేరళకు చెందిన ఖీఎ అడ్వవెంచర్స్ సంస్థ నిర్మాణం చేసింది. ఇది ఒకేసారి 100 మంది బరువును తట్టుకుంటుంది అని నిర్వాహకులు చెబుతున్నారు.ఎఓఖీఆం చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఈ స్కై వాక్ బ్రిడ్జ్ ఫై ప్రత్యేక దృష్టి పెట్టారు.. చాలాసార్లు వెళ్లి నిర్మాణాన్ని పర్యవేక్షించి వచ్చారు. ఆయన ఈ స్కైవాక్ బ్రిడ్జిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఓపెన్ చేయించాలని ప్రయత్నిస్తున్నారని సమాచారం. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత లోకేష్ రెండుసార్లు వైజాగ్ వెళ్లి వచ్చారు. అయినప్పటికీ స్కై వాక్ బ్రిడ్జ్ ఓపెన్ కాలేదు. లోకేష్ టైం దొరక్కే గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ లేట్ అవుతుందని వీఎంఆర్డిఏ వర్గాలు చెబుతున్నాయి వైజాగ్ గ్లాస్ బ్రిడ్జ్ ఓపెనింగ్ ఇంకెప్పుడు ? నిర్మాణం పూర్తయినా ఎదురుచూపులు ఎందుకు? ఈ నెలలో ( నవంబర్ 14-15 తేదీల్లో ) వైజాగ్ లో రెండు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగబోతుంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్వహిస్తోంది. దేశ విదేశాల్లోని పారిశ్రామిక వ్యాపార అతిథులను ఆహ్వానించడం కోసం సీఎం చంద్రబాబు లోకేష్ విదేశీ పర్యటనలు సైతం చేసి వచ్చారు. వైజాగ్ లోని టూరిజం అట్రాక్షన్లు అన్నింటికీ క్రొత్త అందాలు దిద్దుతున్నారు. మరి ఆ సందర్భంగానన్నా వైజాగ్ స్కై వాక్ బ్రిడ్జ్ ని అందుబాటులోకి తీసుకొస్తారో లేదో చూడాలని సగటు విశాఖ వాసి కోరుతున్నాడు.

# చంద్రబాబు సమిట్ కోసం పరుగులు



విజయవాడ, నవంబర్ 5,

ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్దిరోజులుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్రబాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు.విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఉద్యోగాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాల వారు కూడా ఉంటారు. కానీ అన్నింటికీ మించి ఈ రాష్ట్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూర్తుంది. ఆపై మౌలిక వసతుల కల్పనలో భాగంగా రియల్ ఎస్టేట్ కు ఎనలేని ప్రాధాన్యము లభిస్తుంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఏ సమావేశం జరిగిన ఏపీ గురించి చర్చ జరుగుతోంది. తద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి అదే అవసరం కూడా. చంద్రబాబు ఆశపడుతోంది అదే.

# జూన్ నాటికి భోగాపురం

# ఎయిర్ పోర్టు రెడీ




విజయనగరం, నవంబర్ 5,

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాల దిశగా అడుగులు పడుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం అయ్యాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులను పరిశీలించి, ఉత్తరాంధ్రకు ఇది కీలక కేంద్రంగా మారుతుందని తెలిపారు. 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ఎయిర్‌పోర్టుల దిశగా అడుగులుపడుతున్నాయి.. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ పనుల్ని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పరిశీలించారు, పనుల పురోగతిపై ఆరా తీశారు. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందన్నారు రామ్మోహన్ నాయుడు. ఈ విమానాశ్రయం పూర్తయితే, ఈ ప్రాంతంలో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ఇది ఒక ప్రధాన కేంద్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని ఒక పెద్ద సవాలుగా స్వీకరించారన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా, అనుకున్న సమయానికి విమానాశ్రయాన్ని పూర్తి చేయడానికి అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. 2026 జూన్ నెలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నారన్నారు. ఈ ఏడాది డిసెంబరు చివరి వారంలో లేదా వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో విమానాశ్రయంలో విమానం ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందన్నారు రామ్మోహన్‌నాయుడు. విమానాశ్రయం చుట్టూ ఐదు స్టార్ హోటళ్లు కూడా వస్తున్నాయని, దీనివల్ల స్థానికులకు వారి ప్రతిభకు తగిన ఉద్యోగాలు లభిస్తాయన్నారు. తద్వారా, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయం పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, విశాఖపట్నం కంటే ఇక్కడ ఎక్కువ విమానాలు నడిచేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని ఎయిర్‌లైన్స్‌తో మాట్లాడామన్నారు. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ సదుపాయాలు కల్పిస్తామని, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంలో టాక్సీవే, రన్‌వేల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం 91.7 శాతం పూర్తి అయిందన్నారు. భోగాపురంలో ఏవియేషన్ యూనివర్సిటీ నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది అన్నారు.భోగాపురం విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఈ నెలలో విశాఖలో నిర్వహించబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ రంగానికి సంబంధించిన పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు పునాది వేసిన ఈ విమానాశ్రయం చివరి దశకు రావడం చాలా సంతోషంగా ఉందని.. భోగాపురం విమానాశ్రయం ఈ ప్రాంత రూపురేఖలను మార్చివేసి, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ఆ తర్వాత, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన జీఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులతో ఒక సమీక్ష సమావేశం జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి విమానాశ్రయానికి త్వరగా చేరుకోవడానికి అవసరమైన కొత్త రోడ్ల నిర్మాణం, ట్రంపెట్ బ్రిడ్జి వంటి వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కొత్త రోడ్లు, బ్రిడ్జిలు ప్రయాణ సమయాన్ని తగ్గించి, ప్రజలకు సౌకర్యంగా ఉంటాయని భావిస్తున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ తదితర కీలక సౌకర్యాలను పరిశీలించి, ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబించేలా డిజైన్‌లో మార్పులపై సూచనలు ఇచ్చాను. ఉఓఖీ మరియు ఒడు సంస్థలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించాలని ఆదేశించాను.ప్రాజెక్టు ఇప్పటివరకు 91.7% పూర్తయినందుకు సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మారనుంది. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 2026 జూన్ నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేయడానికి కట్టుబడి ఉన్నాము' అంటూ కేంద్రమం?తరి రామ్మోహన్ నాయుడు ట్వీట్ చేశారు.

# నారా లోకేష్‌లో ఎంత మార్పు



విజయవాడ, నవంబర్ 5,

రాజకీయాల్లో ప్రతి అనుభవం అక్కరకు వస్తుంది. రాజకీయ పరిస్థితులు కూడా నేతలలో ఒక రకమైన మార్పునకు కారణం అవుతాయి. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ గురించి మనం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు అన్నది ప్రత్యర్థులకు తెలుసు. సొంత పార్టీ వారికి తెలుసు. ఏపీ ప్రజలకు తెలుసు. లోకేష్ ప్రతి మార్పును గమనిస్తున్నారు ఈ రాష్ట్ర ప్రజలు. వ్యతిరేకించిన వారే గౌరవిస్తున్నారు. వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారి ఫిదా అవుతున్నారు. ఒక నాయకుడికి ఇంతకంటే ఏం కావాలి. గోల్డెన్ స్పూన్ తో పుట్టే నాయకుడి కంటే.. గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టాలు ఎదురొడ్డి నిలిచేవాడే నిజమైన నాయకుడిగా అవతరిస్తాడు. అటువంటి ఛాన్స్ వచ్చింది నారా లోకేష్ కు. తాత ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి. తండ్రి చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పదవి అలంకరించిన వారు. మామ బాలకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ యాక్టర్. అటువంటి నారా లోకేష్ ఎంట్రీ ఎలా ఉండాలి. తండ్రి చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగలిగారు. కానీ అంతే మించి రాజకీయ ప్రత్యర్థులను ఇచ్చారు. కానీ వాటన్నింటినీ దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. 2024 ఎన్నికల వరకు లోకేష్ పై ఎవరికీ నమ్మకం లేదు. చివరకు సొంత పార్టీ శ్రేణులకు సైతం ఏదో ఒక మూల అపనమ్మకం. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వచ్చారు. సొంత పార్టీతో పాటు ప్రజలలో చిన్నపాటి ముద్రతో బయలుదేరారు లోకేష్. కానీ కేంద్ర పెద్దలతో మమేకం అయిన తీరు, తన తండ్రి అక్రమ అరెస్టు సమయంలో తపన పడిన తీరు, కూటమి కట్టడంలో వ్యవహరించిన తీరు, అధికారంలోకి వచ్చిన తరువాత పాలనతో పాటు పార్టీ పై ముద్ర చాటిన తీరు? ఇలా ప్రతి అంశంలోనూ పై చేయి సాధిస్తూ వచ్చారు. ఇప్పుడు నారా లోకేష్ అంటే ఒక శక్తి, ఒక వ్యవస్థ అన్నట్టు మార్చుకున్నారు. లోకేష్ తీసుకున్న నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. తనను తాను భావి నాయకుడిగా ఆవిష్కరించుకునే తీరు కూడా ఆకట్టుకుంటుంది. నిర్ణయాల్లో తప్పుడు వ్యవహారాలు ఉండవు. ఒకరి ప్రభావం కూడా ఉండదు. ఇటీవల జరిగిన రెండు ఘటనలే దానికి ఉదాహరణ. కాశీబుగ్గ లో ఓ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. పదిమంది చనిపోయారు. అక్కడ గుడి కట్టింది ఓ సామాన్య భక్తుడు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి తిరుమల మాదిరిగా దర్శనం కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించారు. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత సదరు ఆలయ వ్యవస్థాపకుడు పై కేసు పెట్టాలని ఒత్తిడి పెరిగింది. అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ అందుకు అంగీకరించలేదు లోకేష్. అది సహేతుకం కాదని తేల్చేశారు. ఇటువంటి ప్రైవేటు దేవాలయాల విషయంలో ఒక వ్యవస్థను తేవాలని మాత్రమే చూశారు. సొంత పార్టీతోపాటు ప్రత్యర్థి పార్టీల ఒత్తిడికి ఎంత మాత్రం తలవంచలేదు లోకేష్. ఏపీకి చెందిన భక్తులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. ప్రత్యేక బస్సులు వెళ్లారు. అక్కడి అల్లరి మూకాలతో పాటు ఆటో డ్రైవర్లు అడ్డగించారు. అల్లరి చేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. ఇదో ప్రాంతీయ సమస్యగా మారుతుందని భావించారు లోకేష్. నేరుగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తో సంప్రదించారు. జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల మధ్య సమస్యగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఉదయనిధి స్టాలిన్ దీనికి సానుకూలంగా స్పందించారు. బస్సులో వెళ్ళిన ఏపీ భక్తులతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించారు. ఈ రెండు ఘటనలు లోకేష్ భావి నాయకుడిగా ఊహించడానికి ఎంత మాత్రం తక్కువ కాదు అని తేలిపోయింది. ప్రజలకు పాలన అందించడం అంటే కేవలం హోదా అనుభవించడం కాదు. వారి కష్టసుఖాల్లో.. సుఖ దుఃఖాల్లో ఉండడం అని నిరూపించారు నారా లోకేష్. నిజంగా ఇది అభినందనీయమే. ఏపీకి ఒక భావి నాయకుడు లోకేష్ రూపంలో దొరికినట్టే.

===========

# జనంలోకి జగన్

విజయవాడ, నవంబర్ 5,

సాధారణంగా జగన్ పర్యటన అంటేనే చాలా రకాల సీన్లు క్రియేట్ అవుతాయి. మొన్న ఆ మధ్యన ఆయన విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు. ఆ సమయంలో జగన్ మామయ్య.. అంటూ ఓ చిన్నారి గుక్క తిప్పుకోకుండా ఏడుస్తూ ఉంటుంది. చివరకు జగన్ ఎత్తుకొని ముద్దు పెట్టేసరికి సైలెంట్ అవుతుంది.



అయితే తరువాత ఆ చిన్నారి గురించి అసలు నిజం తెలిసేసరికి అవాక్కు కావడం జనం వంతు అవుతుంది. అదంతా ఐప్యాక్ ఏర్పాట్లు అని తెలిసిపోయింది. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి రేపటి పర్యటనపై అందరి అంచనాలు ఉన్నాయి.చంటి సినిమాలో మీనా పాత్ర గురించి తెలుసు కదా? ఆమె ఇంటి నుంచి బయటకు వెళితే ఊర్లో ఉన్న పురుషులు కిందకు తలదించుకోవాల్సిందే. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని చెప్పలేం కానీ.. జగన్ జనాల్లోకి వస్తే ఐప్యాక్ టీం రంగంలోకి దిగాల్సిందే. ఐప్యాక్ మనుషులు రంగంలోకి దిగుతారు. ఎవరి పాత్రల్లో వారు లీనం అవుతారు. అయితే 2014 నుంచి 2019 వరకు ఐప్యాక్ నటనలు వర్కౌట్ అయ్యాయి. 2019 నుంచి 2024 మధ్య అంతా బాగున్నట్టే కనిపించాయి. కానీ 2024 నుంచి వారు చేసిన ప్రతి ప్రయత్నం వికటిస్తూనే ఉంది. అయితే జగన్ హాజరైన ప్రతి చోటా ఐపాక్ టీం అదే జనాలతో మమేకం అయిపోతుంది.అయితే ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే కాదు. గతంలో లోకేష్ తో కూడా ఈ ఐపాక్ టీం పనిచేసింది. ఆయన గురించి విస్తృతంగా ప్రచారం చేసింది. అయితే అది సానుకూలంగా కాదు. వ్యతిరేకంగానే ప్రచారం చేసింది. లోకేష్ పాదయాత్ర చేసిన సమయంలో వేలాదిమంది ఐప్యాక్ ప్రతినిధులు వ్యతిరేక ప్రచారానికి దిగారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. అదే సమయంలో జగన్ సిద్ధం సభలను సైతం జాకీలతో పెట్టి లేపే ప్రయత్నం చేశారు. అది కూడా ప్రజల్లోకి వెళ్లలేదు. అధికారంలో ఉన్నప్పుడు అలా ఉంటే.. ఓటమి ఎదురయ్యేసరికి జగన్ చేసే ప్రతి ప్రయత్నం వికటిస్తూ వస్తోంది. ఐప్యాక్ చర్యలు ఇట్టే తెలిసిపోతున్నాయి. అయితే ఈరోజు తుఫాన్ బాధితుల పరామర్శకు వస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. కృష్ణాజిల్లాలో తుఫాన్ బాధితులను పరామర్శించనున్నారు. దీంతో ఐపాక్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందోనన్న టాక్ నడుస్తోంది. చూడాలి వారి ప్రయత్నాలు ఎలా ఉంటాయో..?

# ఫోటో షూట్లు చేయడానికే జగన్ పర్యటన :దేవినేని




విజయవాడ నవంబర్ 5,

రైతు పరామర్శ పేరుతో జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడు. రైతు కష్టంలో ఉన్నప్పుడు నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫోటోషూట్లు చేశాడని టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శించారు. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్టసమయంలో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. జగన్ మాత్రం ప్యాలెస్లో పడుకున్నాడు. పంటల భీమా కూడా ఇవ్వలేదని జగన్ నిర్వాకాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో ఎండగట్టారు. జగన్ హయాంలో 60 లక్షల ఎకరాల్లో వేల కోట్ల పంట నష్టం, కానీ పరిహారం లేదు ? అబద్ధాలే ఎక్కువని అన్నారు.

ప్రతిపక్షంలో చంద్రబాబు గారు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం 590 కోట్ల బీమా ప్రీమియం చెల్లించేలా చేశారు. కేంద్రం ఇచ్చిన ?3,600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాహకం జగన్ది. 2024?25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి ?12,857 కోట్లకు దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో ఖాతాల్లో జమ చేసింది. 'అన్నదాత సుఖీభవ' కింద ?3,174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. త్వరలో రెండో విడత నిధులు రానున్నాయి. ఉల్లి, పొగాకు, కోకో, మామిడి, టమాట రైతులను కష్టకాలంలో ఆదుకున్న ఘనత చంద్రబాబుది. జగన్ పాలనలో పోర్టల్లో కూడా తప్పుడు కోతలు, తప్పుడు డేటా. నేడు వచ్చి రైతు పరామర్శ పేరుతో కబుర్లు చెబుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ హయాంలో 9 విపత్తులు, ?20 వేల కోట్ల నష్టం. కానీ రైతుల వద్దకు వెళ్లలేదు, అబద్ధాలతో కాలం గడిపాడు. జగన్ రైతులకు బకాయిగా పెట్టిన ?1,700 కోట్ల ధాన్యం డబ్బు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ధాన్యం డబ్బుల్లో కక్కుర్తి పడి గడ్డం గ్యాంగ్తో ప్యాలెస్కు జగన్ తరలించాడు . అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ?6,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిందని అన్నారు.

# ఆ రోడ్డే డేంజర్...

## ఆరేళ్లలో 200 మంది పైగా మృతి

హైదరాబాద్, నవంబర్ 5,

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మంది దాకా చనిపోయారు. వాస్తవానికి ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదం కొత్తదేమి కాదు. ఎందుకంటే ఈ రోడ్డు అత్యంత డేంజర్. ఆ జిల్లాలోనే కాదు.. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ఇది పేరుపొందింది. ఈ రోడ్డు మీద జరిగిన ప్రమాదాలలో 200 మంది దుర్మరణం చెందారు. 600 మంది తీవ్రంగా గాయపడ్డారు. వాస్తవానికి ఈ రోడ్డు ఇలా ఎందుకు మారిందంటే..జాతీయ రహదారి 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది . అయితే ఈ రోడ్డుకు రెండు వైపులా కూడా చెట్లు విపరీతంగా ఉన్నాయి. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు ఇవ్వడం లేదు. అందువల్లే ఈ రోడ్డు నిర్మాణానికి అంతరాయం ఏర్పడుతోంది. హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి 163(ఇది చేవెళ్ల వికారాబాద్ తాండూరు రూట్) పై గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రోడ్లు అత్యంత ఇరుకుగా ఉంటాయి. దీనికి తోడు షార్ప్ బెండ్స్ ప్రమాదకరంగా ఉంటాయి. ఈ రోడ్డు మీద ఓవర్ లోడ్ టిప్పర్లు నిత్యం వెళ్తూనే ఉంటాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రతినెల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. సోమవారం నాటి రోడ్డు ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇక గత ఏడాది డిసెంబర్ 2న ఆలూరు గేటు వద్ద ఓ లారీ కూరగాయల విక్రయిస్తున్న వ్యాపారుల మీదకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చూస్తుండగానే చనిపోయారు. పదిమంది అత్యంత తీవ్రంగా గాయపడ్డారు. అంతకంటే ముందు రోజు ఇదే ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మీర్జాగూడ గేటు దగ్గర ఒక కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు.ఇదే ఏడాది ఆగస్టు 26న చేవెళ్ల బస్సు స్టాండ్ దగ్గర సిమెంట్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం చెందారు. పరిగి, రంగాపూర్ రహదారిలో ఆగి ఉన్న లారీని పెల్లి బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇక సోమవారం జరిగిన ప్రమాదంలో 20 మంది స్పాట్ లోనే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2018 నుంచి ఇప్పటివరకు జరిగిన అనేక ప్రమాదాలలో 200 మంది చనిపోయారు. దాదాపు 600 మంది గాయపడ్డారు. గాయపడిన వారు మొత్తం దివ్యాంగులుగా మారిపోయారు.ఈ రోడ్డు మొత్తం సింగల్ లైన్ లోనే ఉంటుంది. దీనిని నాలుగు వరుసలుగా నిర్మించాలని 2021 లోనే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కోరారు. ఈ రోడ్డు నిర్మాణానికి రేవంత్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. అయితే ఇక్కడి రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థాన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులకు అడ్డంకులు సృష్టించారు. ఫలితంగా ఈ రోడ్డు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. రోడ్డు ఇరుకుగా ఉండటం వల్లే సోమవారం రెండు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదాల్లో 20 మంది చనిపోయారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతోపాటు పదిమంది పురుషులు.. 9 మంది మహిళలు ఉన్నారు. అందులో ఒక చిన్నారి కూడా ఉండడం అత్యంత విషాదం.

# అజార్ హోంశాఖ కోసం పట్టు పట్టారా...?

హైదరాబాద్, నవంబర్ 5

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేసి నాలుగు రోజులు అవుతోంది. మంగళవారం అజారుద్ధీన్ కు మైనార్టీ శాఖతో పాటు, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించడం జరిగింది. అయితే ఈ నాలుగు రోజుల్లో ఏం జరిగింది. శాఖ కేటాయంపులో జాప్యానికి కారణాలేంటి. క్రికెట్ టీంలో అజారుద్దీన్‌కు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ (బ్యాట్స్‌మెన్) గా గుర్తింపు ఉంది. ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో కూడా కీలక శాఖనే తనకు ఇవ్వాలని మాజీ క్రీడాకారుడు అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా హోం శాఖను మైనార్టీ వ్యక్తి అయిన మహమూద్ అలీకి మాజీ సీఎం కేసీఆర్ కట్టబెట్టారు. అదే తరహాలో కీలక హోం శాఖ తనకు ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చినట్లు సంకేతాలు పంపినట్లు అవుతుందన్నది అజార్ వాదన. అయితే, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు, క్రీడా శాఖను ఇవ్వాలని, అవసరం అయితే మరో శాఖను ఇచ్చేందుకు సిద్ధమని అజార్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం సామాజిక సమీకరణాల వల్ల కీలకమైన హోం శాఖను కేటాయించడం కుదరదని తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. అయితే, తనకు హోం శాఖనే ఇవ్వాలని అజారుద్దీన్ పట్టుబట్టారని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. హోం శాఖ ఇవ్వడం కష్టమని, అందుకు చాలా సమీకరణాలు అడ్డు వస్తున్నాయని ఏఐసీసీ ముఖ్య నేతల ద్వారా కూడా అజార్‌కు రేవంత్ రెడ్డి నచ్చచెప్పించినట్లు సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగానే అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించారగత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల పార్టీలోని సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యం (నేపధ్యంలో) లో ఈ నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని నచ్చచెబుతున్నా, తమ సేవలకు గుర్తింపు ఇవ్వరా అని సదరు సీనియర్లు రేవంత్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో హోం శాఖ వంటి కీలక శాఖను అజార్‌కు కట్టబెడితే అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతుందేమో అన్న ఆలోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరి నిర్వహిస్తున్న క్రీడా శాఖను, మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నిర్వహిస్తోన్న మైనార్టీ సంక్షేమ శాఖను వారి నుండి తీసి అజారుద్దీన్‌కు ఇవ్వాలని, వారిద్దరికీ ఇతర శాఖలను కేటాయించాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ వద్ద హోం శాఖ, విద్యా, మున్సిపల్, వాణిజ్య పన్నులు వంటి కీలక శాఖలు ఉన్నాయి. మంత్రుల మధ్య శాఖల మార్పు వంటి అంతర్గత సమీకరణాల దృష్ట్యా అజార్‌కు తాను కోరిన హోం శాఖ బదులు మైనార్టీ శాఖతో పాటు తన వద్దే ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను సీఎం కట్టబెట్టినట్లు తెలుస్తోంది. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టింది. మైనార్టీ ఓటర్లను ప్రభావితం చేయడం ద్వారా ఉపఎన్నికల్లో తమకు లబ్ధి కలుగుతుందన్నది హస్తం నేతల వ్యూహం. అయితే, అజారుద్దీన్‌కు కేటాయించే శాఖల ద్వారా మైనార్టీ ఓట్లను కొల్లగొట్టాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉంది. అయితే, అజారుద్దీన్



హోం శాఖ కోసం పట్టుబట్టడం, ఇందుకు విముఖంగా రేవంత్ రెడ్డి ఉండటం వంటి కారణాల వల్ల శాఖ కేటాయింపులో కొంత జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో అజార్‌కు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా గంపగుత్తగా మైనార్టీ ఓట్లు పొందడమే తమ లక్ష్యం అని, శాఖ కేటాయింపు వల్ల ఏదైనా బూమరాంగ్ (బూమ్ రాంగ్) అవుతే అది రివర్స్ స్వింగ్ అయి తామే క్లీన్ బౌల్డ్ కావాల్సి వస్తుందని హస్తం నేతలు విశ్లేషిస్తున్నారు. ఈ ఉపఎన్నిక వ్యూహంలో భాగంగానే మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ తోపాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖను కేటాయించినట్లు చెబుతున్నారు. హోం శాఖ కావాలని పట్టుబట్టడం, పార్టీలో సీనియర్ల అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలు, ప్రస్తుత మంత్రుల శాఖల పునఃకేటాయింపు వంటి కారణాల వల్లనే అజారుద్దీన్‌కు హోం శాఖను కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. మైనారిటీ వర్గానికి మంత్రి పదవి దక్కినప్పటికీ, నాలుగు రోజులైనా శాఖ కేటాయించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేసే అవకాశం ఉన్నందున అజారుద్ధీన్ కు మైనార్టీ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెశ్ శాఖలనును కేటాయించడం జరిగినట్లు తెలుస్తోంది. అయితే, సీఎం రేవంత్ రెడ్డి తాను కోరుకున్నట్లు మంత్రి అజారుద్దీన్‌కు హోం శాఖ కాకుండా ఇతర శాఖలను కేటాయించడం జరిగినట్లు అర్థం అవుతోంది.

## స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్ సస్పెండ్.

శ్రీకాకుళం నవంబర్ 5

పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన విషయం విదితమే. ఉపాధ్యాయురాలు సుజాత సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. విచారణ అనంతరం ఉపాధ్యాయురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

=======================

## పదేళ్ల బాలిక ఆత్మహత్య

రామచంద్రపురం నవంబర్ 5

రామచంద్రపురం పట్టణంలో భాష్యం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న చిర్ర హాని రంజిత బాలిక (10) ఉరివేసుకొని చనిపోయిందని సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. సిర్ర రంజిత , ఇంటిలోనే చున్నీతో హ్యాంగింగ్ చేసుకుంది. మృతురాలు ఓ ప్రైవేట్ స్కూల్లో ఐదవ తరగతి స్ చదువుతుంది. తల్లి సునీత రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నర్స్ గా పని చేస్తుంది. బాలిక మృతిపై కేసును అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని రామచంద్రపురం పోలీసులు వెల్లడించారు.

## విహెచ్పి,భజరంగ్ దళ్ ఆద్వర్యంలో గ్రూప్ నిర్ధారణ రక్త పరీక్షలు

మంథని నవంబర్ 5

హుతాత్మ దివాస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి మంథనిలో గ్రూప్ నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. పట్టణంలోని కృష్ణా ల్యాబు సహకారంతో రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చే వారికి గ్రూప్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మంథని ప్రఖండ సహ కార్యదర్శి నామిని నాగేష్ మాట్లాడుతూ 1992 అయోధ్య మొదటి కరసేవలో అమరులైన రామ్ కొఠారి, శరత్ కొఠారి సోదరుల ఆత్మ బలిదానాలని స్మరిస్తూ ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు మరియు గ్రూప్ టెస్ట్ చేపించడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం అత్యవసరం సమయంలో రక్తం దాతలుగా స్పందించడానికి ఎల్లప్పుడూ విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భజరంగ్ దళ్ మంథని ప్రఖండ ప్రముఖ్ నరేడ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్రీయ బజరంగ్ దళ్ ఆదేశానుసారం ఈ రక్త పరీక్ష కార్యక్రమం నిర్వహించామని ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి సేవ చేయడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు భోగే సందీప్, తాటి రాము, ఉడుత రాంబాబు, చింత కింది చరణ్ , మిట్టపల్లి రోహిత్, అట్టం చిన్నా, బొడ్డు కుమార్ ,పంకజ్ పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కాచే శశిభూషణ్

మంథని నవంబర్ 5

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కోఆర్డినేషన్ సభ్యుడిగా మంథని పట్టణానికి చెందిన శశి భూషణ్ కాచే ను నియమిస్తూ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని అఖిల భారత కాంగ్రెస్ కమిటి తెలంగాణ ఇన్చార్జి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజ్ అనుమతితో 13 సభ్యులతో పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నియామకపు ఉత్తర్వు జారీ చేసారు. ఈ కమిటీలో మరోసారి కాచేశశిభూషణ్ కు చోటు దక్కింది. ఈ సందర్భంగా కాచే మాట్లాడుతూ మరోసారి ఈ కమిటీలు నా పేరు సిఫార్సు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఛైర్మన్ పి. రాజేష్ కుమార్, నియమించిన పిసిసి అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాచే శశిభూషణ్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షణ వ్యక్తం చేశారు.

# కృష్ణానదిపై ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన



మహబూబ్ నగర్ నవంబర్ 5,

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి నుంచి ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామాన్ని కలుపుతూ కృష్ణానదిపై ఒక ప్రతిష్ఠాత్మక హైలెవల్ వంతెన నిర్మాణానికి రంగం సిద్ధమైంది. ప్రాంతం విషయంలో స్పష్టత రావడంతో రోడ్లు, భవనాల శాఖ ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి సంబంధించిన టెండర్ల దాఖలుకు నేడు ఆఖరి తేదీగా గడువు విధించినట్లు రోడ్లు, భవనాల శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎల్-1గా నిలిచిన గుత్తేదారులతో ఒప్పందాలు పూర్తి చేసి.. వచ్చే వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులను అధికారికంగా మొదలు పెట్టే అవకాశం ఉందని అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న జూరాల డ్యాం వంతెనపై భారీ వాహనాల రాకపోకలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్యాం వంతెనపై 10 టన్నులకు మించి వాహనాల రాకపోకలు నిషేధించినప్పటికీ.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా సుమారు 45 టన్నుల బరువున్న వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి. దీని కారణంగా వంతెన బేరింగ్ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే భవిష్యత్తు అవసరాలను, డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు వరుసల అదనపు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తొలిదశలో రూ. 84.26 కోట్ల విలువైన పనులకు రోడ్లు, భవనాల శాఖ ద్వారా టెండర్లు పిలిచారు. ఈ వంతెన నిర్మాణంతో పాటుగా.. ఆత్మకూరు వైపు, గద్వాల మండలం కొత్తపల్లి వైపు రెండువైపులా కలిపి 10.50 కి.మీ. మేర నూతన రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన టెండర్లు రెండో దశలో పిలిచే అవకాశం ఉంది. వంతెన నిర్మాణ ప్రాంతంపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. రేవులపల్లి వద్దనే వంతెన నిర్మించాలని అక్కడి గ్రామాల ప్రజలు కోరగా.. కొత్తపల్లి గ్రామం వద్ద నిర్మించాలని గద్వాల పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు పట్టుబట్టారు. భవిష్యత్తు అవసరాలను, కొత్తకోట - గద్వాల - మంత్రాలయం జాతీయ రహదారి ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం కొత్తపల్లి వైపు మొగ్గు చూపింది. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ జాతీయ రహదారి మంజూరైతే.. అది జూరాల వద్ద కృష్ణానది మీద వంతెన నిర్మాణంతో గద్వాలకు అనుసంధానం కానుంది. ఈ ప్రతిపాదన కూడా కొత్తపల్లి వద్ద వంతెన నిర్మాణానికి బలం చేకూర్చింది. కొత్తపల్లి-జూరాల గ్రామాల మధ్య కృష్ణానదిపై మె?త్తం 1.50 కి.మీ పొడవుతో దీనిని నిర్మించనున్నారు. నూతన రహదారి, బ్రిడ్జి కలిపి మె?త్తం అంచనా వ్యయం రూ. 121.92 కోట్లు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గద్వాల, ఆత్మకూరు ప్రాంతాల మధ్య రవాణా మరింత సులభతరం కావడమే కాక, జూరాల డ్యాం వంతెనపై ఉన్న భారం కూడా గణనీయంగా తగ్గుతుంది.

## ప్రచారంలో కేటీఆర్ కొత్త ఒరవడి

హైదరాబాద్, నవంబర్ 5,

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ, రాజకీయ ప్రచార పద్ధతులు మారిపోతున్నాయి. సిట్టింగ్ స్థానం గెలిచి అధికార కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ప్రచారాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ సభలు, మేనిఫెస్టోలు దాటి ప్రత్యర్థుల ప్రసంగాలను ఆయుధంగా మార్చి ప్రజల్లో చర్చ రేపుతున్నారు. రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలు, వ్యాఖ్యలు వీడియోస్, క్లిప్స్ రూపంలో ప్రదర్శించటం ద్వారా 'వారు చెప్పింది ? వారు చేసేది' అనే చూపిస్తున్నారు. ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై బీఆర్ఎస్ సైబర్ టీమ్ ఈ ప్రచారాన్ని వేగంగా విస్తరిస్తోంది. 'సాక్ష్యాలతో మాట్లాడుతున్నాం' అనే ట్యాగ్‌లైన్‌తో ప్రచారం సాగుతుండటంతో ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. కేటీఆర్ వ్యక్తిగతంగానూ ఈ వీడియోలను షేర్ చేయడం, అర్థవంతమైన వ్యాఖ్యలతో పోస్ట్ చేయడం ప్రచార ప్రభావాన్ని మరింత పెంచుతోంది. రేవంత్ రెడ్డి గతంలో చేసిన హామీలు అమలుకాలేదనే విమర్శను ఆధారంగా తీసుకుని బీఆర్ఎస్ ప్రచారం సాగిస్తోంది. రైతు రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, అభివృద్ధి ప్రాజెక్టులు వంటి అంశాలపై చేసిన వాగ్దానాలను మళ్లీ ప్రజల ముందుకు తెచ్చి 'మాట నిలబెట్టుకోని నాయకుడు' అనే ఇమేజ్‌ను బలపరుస్తుంది. తెలంగాణలో రాజకీయ ప్రచారం ఇప్పుడు కేవలం సభలు, రోడ్‌షోలకే పరిమితం కాకుండా డిజిటల్ ప్రదేశంలో నిర్ణయాత్మక స్థానాన్ని దక్కించుకుంది. ప్రసంగాల కట్స్, గ్రాఫిక్స్, డేటా ఆధారిత వీడియోలతో ప్రచారం జరగడం కొత్త ధోరణి. కేటీఆర్ ఈ మార్పును ముందుగానే గుర్తించి, ఆధునిక కమ్యూనికేషన్ పద్ధతులను సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. ప్రజలు ఈ ప్రచారాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు.

# కళ్యాణలక్ష్మిలో అక్రమాలు



హైదరాబాద్, నవంబర్ 5,

పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సాయం అందించేందుకు గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం అమలులో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ సర్టిఫికెట్లతో కొందరు దళారులు పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కూడా చెక్కులు రావడం, ఒకే అమ్మాయికి రెండుసార్లు చెక్కులు రావడం వంటి ఘటనలు మహబూబ్‌నగర్‌లో కలకలం రేపుతున్నాయి. విషయం తెలుసుకున్న అధికారులు చెక్కులు వెనక్కి తీసుకున్నారు. ఆ వివరాలు.. పేదింటి ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకువచ్చింది. 18 ఏళ్లు నిండిన పేదింటి ఆడబిడ్డ వివాహం సందర్భంగా ప్రభుత్వం అక్షరాల లక్షా పదహారు రూపాయల (రూ.1,00,116) సాయం అందిస్తుంది. ఇది పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. వివాహం అయిన తర్వాత సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి.. కళ్యాణ లక్ష్మి పథకానికి అప్లై చేసుకోవాలి. అయితే కొందరు దళారులు, కేటుగాళ్లు నకిలీ సర్టిఫికెట్లతో పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఈ తరహా సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పెళ్లైన 15 ఏళ్ల తర్వాత కళ్యాణి లక్ష్మి చెక్కు రావడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ సర్టిఫికెట్లతో కళ్యాణ లక్ష్మి చెక్కులు పొందడానికి ప్రయత్నించిన దళారుల వ్యవహారం తెర మీదకు వచ్చింది. మూడు రోజుల క్రితం ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా ఊట్కూరు మండలంలో కొందరికి కళ్యాణ లక్ష్మి చెక్కులు విడుదల చేసింది. అయితే వీటిలో మూడు చెక్కులు మిగిలిపోవడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఊట్కూరు గ్రామానికి చెందిన ఓ మహిళకు 15 సంవత్సరాల క్రితమే వివాహం అయ్యింది. కానీ దళారులు నకిలీ సర్టిఫికెట్లతో.. ఆ మహిళ పేరు మీద కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేశారు. తాజాగా ఆమెకు చెక్కు మంజూరైంది. విషయం తెలిసిన సదరు మహిళ ఆశ్చర్యపోయింది. మరో మహిళకు కూడా ఇలానే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఆమె దాన్ని బ్యాంకులో జమ చేసింది. అయితే ఈ మోసం గురించి తెలుసుకున్న రెవెన్యూ అధికారులు.. ఆ ఖాతాను హోల్డ్‌లో పెట్టారు. ఊట్కూరు మండలంలోని మరో గ్రామంలో కూడా ఇదే తరహా మోసం వెలుగులోకి వచ్చింది. పెద్దజట్రం గ్రామానికి చెందిన ఎం లింగమ్మకు మూడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యిది. మద్దెల్‌బీడు గ్రామానికి చెందిన యువకుడితో.. లింగమ్మ తల్లిదండ్రులైన సిద్రామప్ప, ఈరమ్మ దంపతులు ఆమె వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్ని రోజులకే.. లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చింది. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి లింగమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు. తాజాగా కొందరు కేటుగాళు ... నకిలీ పత్రాలతో 2024ఐఒ301286711 నంబరు మీద మళ్లీ కళ్యాణ లక్ష్మికి అప్లై చేశారు. దీంతో అక్టోబర్ 22న ఇచ్చిన కళ్యాణ లక్ష్మి జాబితాలో లింగమ్మ పేరు మళ్లీ వచ్చింది. అయితే ఆమె తల్లి పేరు స్థానంలో మరో మహిళ పేరుతో చెక్కు జారీ మంజూరు చేశారు. చెక్కులో లింగమ్మ తల్లి పేరు స్థానంలో ఉన్న మహిళకు అసలు కుమార్తెలే లేరు. అలాంటి ఆమె పేరు మీద చెక్కు రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ విషయం తెలుసుకున్న అధికారులు.. సిబ్బందిని గ్రామానికి పంపించి.. ఈ చెక్కుల గురించి విచారించారు. అనర్హులు ఉన్నారని తేలటంతో.. ఆ చెక్కులను తిరిగి అధికారుల వద్దకు పంపారు. తప్పుడు పత్రాలతో దరఖాస్తు చేసుకున్న దళారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# టీచర్లకు అగ్నిపరీక్షలు

హైదరాబాద్, నవంబర్ 5,

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) గుది బండలా మారింది. 2011కి ముందు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వీరంతా రెండేళ్లలోపు టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని గడువు ఇచ్చింది. అయితే ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రం టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీనే పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈ నిబంధనలు ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రస్తుతం విధుల్లో ఉన్న 1.8 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వీరంతా రెండేళ్లలో టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. వీరిలో పీఈటీ, పీడీలకు టెట్ అవసరం లేదు. వీరిని మినహాయించే దాదాపు లక్షన్నర మంది టీచర్లు టెట్ పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. 2010 తర్వాత ఉపాధ్యాయ పోస్టులలో చేరిన వారంతా టెట్ ఉత్తీర్ణత సాధించి చేరిన వారే కావడం విశేషం. 2010 కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారు. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఒకవేళ రెండేళ్లలో వీరంతా టెట్ ఉత్తీర్ణత సాధించలేకుంటే ఉద్యోగం వదులుకోవల్సి ఉంటుందని తీర్పు సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ టెట్ ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఎన్‌సీటీఈ మార్గదర్శకాలలో సవరణ చేసే విధంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయులకు గుడిబండగా మారిందని, పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు చదివి రాయాలంటే విద్యార్థుల భవిష్యత్ ఏమౌతుందో కనీసం పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇటు టెట్ పరీక్షకు చదవాలా? విద్యార్థులకు చదువు చెప్పాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల తగ్గుముఖం,భద్రత పెంపుదలపై ప్రత్యేక దృష్టి : పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్, నవంబర్5(భారతశక్తి ప్రతినిధి):

కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, పౌరుల భద్రతకు కట్టుబడి ఉన్నామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. గత మూడు సంవత్సరాల (2023, 2024, 2025 సెప్టెంబర్ వరకు) రోడ్డు ప్రమాదాల డేటాను విశ్లేషించి, రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు ప్రజలు, పోలీసులు చేపట్టవలసిన చర్యలను వివరించారు.

రోడ్డు ప్రమాదాల విశ్లేషణ

(2023 - 2025 సెప్టెంబర్)కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు మరియు ప్రమాదాల తీవ్రత ఈ విధంగా ఉన్నాయి.

2023 నివేదించబడిన కేసుల సంఖ్య 673, మరణించిన వ్యక్తులు 215 , తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 65 మంది.

2024 నివేదించబడిన కేసుల సంఖ్య 774, మరణించిన వ్యక్తులు 200, తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 27 మంది.

2025 నివేదించబడిన కేసుల సంఖ్య 621, మరణించిన వ్యక్తులు 158, తీవ్ర గాయాలు పొందిన వ్యక్తులు 34 మంది.

2024తో పోలిస్తే, 2025 సెప్టెంబర్ మొత్తం కేసుల సంఖ్య మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ, ప్రతి ప్రాణ నష్టం తీవ్రమైనదే. రాష్ట్ర రహదారులు అనుకుని ఉన్న గ్రామాలు, గ్రామీణ డివిజన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా నమోదువుతున్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.

ప్రజల రక్షణకై పోలీసుల చర్యలు

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి కమిషనరేట్



వ్యాప్తంగా నిరంతరం పటిష్టమైన చర్యలను అమలు చేస్తున్నామన్నారు.

ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ పటిష్టం

నిబంధనలు అతిక్రమించేవారిపై

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వేగ నియంత్రణ, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించని వారిపై చర్యలు తీసుకుంటున్నారు.

బ్లాక్ స్పాట్స్ గుర్తింపులి తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ఆర్అండ్‌బి (R&B) అధికారులతో సమన్వయం చేసుకుని సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, తగిన రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

అవగాహన కార్యక్రమాలు

పాఠశాలలు, కళాశాలలు, ప్రజా సమూహాల, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

లిసాంకేతికత వినియోగంలి ట్రాఫిక్‌ను పర్యవేక్షించడానికి , ఉల్లంఘనలను గుర్తించడానికి సీసీ కెమెరాలు, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ సిస్టమ్స్ ( ) ను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నామన్నారు.

దీనిని ఉపయోగించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారికి జరిమానాలు విధిస్తున్నామన్నారు.

వాహనదారులు పాటించవలసిన నియమాలు

ప్రతి పౌరుడు రోడ్డు భద్రతలో భాగస్వామిగా ఉండాలని పోలీస్ కమిషనర్ కోరారు. వాహనదారులు సామాజిక బాధ్యతతో విధిగా ఈ నియమాలను పాటించాలని కోరారు.

వేగ పరిమితి పాటించండి

నిర్దేశించిన వేగానికి మించి వాహనం నడపవద్దు. అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తుంచుకోవాలన్నారు.

మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, చట్టరీత్యా నేరం.ఇతరుల ప్రాణాలకు సైతం ప్రమాదకరమని గుర్తెరగాలన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, ఇతర పనులపై దృష్టి మరల్చడం చేయకూడదని తెలిపారు.

ట్రాఫిక్ లైట్లు, సైన్‌బోర్డులు రోడ్డు మార్కింగ్‌లను తప్పకుండా పాటించాలని తెలిపారు. రాత్రి సమయాల్లో తక్కువ వేగంతో, డిమ్ లైట్ ఉపయోగించి ప్రయాణించండి.

జీవితం అమూల్యమైనది. క్షణికావేశంలో, నిర్లక్ష్యం వల్ల మీ జీవితాన్ని, ఇతరుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టవద్దు. నిబంధనలు పాటించడం కేవలం శిక్ష నుండి తప్పించుకోవడానికి కాదు, మీ మరియు మీ కుటుంబ సభ్యుల భద్రత కోసమే అని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతకు సంబంధించి ఏవైనా సలహాలు లేదా అత్యవసర పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ (డయల్ 100) ను సంప్రదించాలని కోరారు.

## ఖాతాదారులు, దేశానికి ఆర్థిక పెట్టుబడిదారులు

### షహాబుద్ధిన్.. సింగల్ విండో చైర్మన్

ఆత్మకూరు నవంబర్ 5,

నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలం పి ఏ సి ఎస్ కార్యాలయం నందు ,4 నవంబర్ 25న నాబార్డ్ వారి సౌజన్యంతో ,ఎఫ్ఐఎఫ్ వారి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు . సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ,రైతుల సహకారము సమైక్య గ్రూపులతో ఎంతో అభివృద్ధి చెందొచ్చని, సొసైటీ లోన్లతోపాటు ,బ్యాంకులో ఉన్న లోన్లను పొందాలంటే, సిబిల్ స్కోరు చాలా ముఖ్యమని తెలిపారు .పాల్గొన్న నాయకులు మాట్లాడితే ఖాతాదారులు మరియు వినియోగదారులు, ఈ దేశానికి పట్టుకొమ్మలని ,వారి క్షేమమే దేశానికి ఆర్థిక సంపదని గుర్తు చేశారు. రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ,( నాబార్డ్ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్) సమస్థ ఇది., భారతదేశంలోనే రైతుల మరియు గ్రామీణ అభివృద్ధి కోసం ఎంతో ముఖ్యమైన సౌకర్యాలు సేవలు అందిస్తున్న సమస్థ. రైతులకు ఉత్పాదక మరియు ప్రాసెసింగ్ అవసరాల కోసం రాయితీలే రేట్లకు రుణాలు ఆర్థిక సాయం కల్పిస్తుంది వ్యవసాయ మౌలిక సదుపాయాల ,అభివృద్ధి నీటిపారుదల వ్యవసాయ పనుల కోసం నిధులు అందిస్తుంది .రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్ పి ఓ ఎస్ ) రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత అవగాహన కార్యక్రమాన్ని శిక్షణ నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక రుణాలు ఇన్నోవేషన్ ఫండ్స్ అవకాశం కల్పిస్తుంది ,ప్రధానంగా ఖాతాదారులు ,పంట బీమా ,పశువుల భీమా ,యాక్సిడెంట్ పాలసీ ,బ్యాంకులో వివిధ లోన్లు ఉపయోగించుకోవాలని తెలిపారు .ప్రతి ఇన్సూరెన్స్ కు రెన్యువల్ అనేది చాలా ప్రాముఖ్యమైనది, ఒక రైతు లోన్ పొందాలంటే ,ఒకటి సి బిల్ స్కోర్ రెండు కోలేటరల్ తనక మార్ట్ గేజ్ ద్వారా రుణాలు ఈజీ మార్గంలో పొందవచ్చు ! అటల్ యోజన స్కీం ద్వారా రెండు విధాలుగా పింఛన్ అందుకోవచ్చు ఒకటి ప్రభుత్వం తరపున ,రెండు నీ సొంత డబ్బుతో బ్యాంకు ద్వారా పొందొచ్చు చిన్న కారు మధ్య కారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా గ్రామీణ ప్రాంతంలో నాబార్డ్ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.వేణుగోపాల్ టౌన్ ప్రెసిడెంట్,పి. మల్లికార్జున రెడ్డి విఆర్ఎస్పి ప్రాజెక్టు చైర్మన్ , వెంకటాపురం సర్పంచ్ రాజారెడ్డి,ఆర్. రవీంద్రబాబు మండల ఇంచార్జ్ , కలిముల్లా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ,ఏ నాగేశ్వరరావు సొసైటీ సీఈఓ ,ఏ .రమేష్ ,ఎం. ప్రవీణ్ కుమార్ పిఎసిఎస్ డైరెక్టర్ ,.కేడీసీసీ సహకార బ్యాంకు మేనేజర్ ఎస్. ఎం. రసూల్ , ః.ముర్తాజా, అష్రఫ్ అలీ రైతు సంఘం ప్రెసిడెంట్, మరియు రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్,. ఎస్ ఆర్ ఈ డి ఆర్గనైజర్ అమర్ పాల్గొన్నారు

## ఏఐ ఒక్క సాధనం కాదు

### అది భవిష్యత్తును నిర్మించే శక్తి అపోలో యూనివర్శిటీ విసి డా. హెచ్. వినోద్ భట్



చిత్తూరు, నవంబర్ 5

ది ఆపోలో యూనివర్శిటీలో యునిసెఫ్, స్కిల్ రూట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన “ఉచిత కృత్రిమ మేధస్సు ? చాట్‌జిపిటి శిక్షణా కార్యక్రమం” బుధవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా తరగతులను వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. వినోద్ భట్ మాట్లాడుతూ? “కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు ప్రతి రంగంలో విస్తరిస్తోంది. విద్యార్థులు దీనికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. ఏఐ కేవలం ఇంజనీరింగ్ విభాగానికి మాత్రమే పరిమితం కాకుండా, వైద్య రంగం సహా అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో ప్రతి రంగంలోనూ ఏఐ ప్రాధాన్యం మరింతగా పెరుగుతుంది. ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, గ్లోబల్ స్థాయిలో పోటీకి సిద్ధం కావడంలో కూడా ఎంతో సహాయపడతాయి” అని తెలిపారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డా. డి. జగదీశన్ మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల ప్రత్యక్ష బోధన శిక్షణ కార్యక్రమంలో, వివిధ పరిశ్రమల నుండి వచ్చిన ఆరుగురు నిపుణులు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు యొక్క మూల సూత్రాలు, దాని పారిశ్రామిక వినియోగాలు, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందనున్నారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు యునిసెఫ్ ధృవపత్రాలు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో స్కిల్ రూట్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ భూపతి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు ప్రొఫెసర్ మురళీకృష్ణ, డా. సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాద్రి గోదావరిలో భక్తుల పుణ్యస్నానాలు

భద్రాచలం నవంబర్ 5,


కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు పవిత్ర పుణ్య గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, దీపాలు వెలిగించి, సమీప శివాలయాల్లో 365 ఒత్తులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది లో దీపాలు వెలిగించి, నది ఒడ్డున దీపారాధన చేశారు.అనంతరం శివాలయాల్లో అభిషేకాలు,పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో ఉపవాస దీక్షలు చేసి,గోదావరి నది స్నానాలు ఆచరించి,దీపారాధన చేస్తే తాము తెలిసీ తెలియక చేసిన తప్పులు తొలగించి, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ మాసంలో గోదావరి నది లో 365 వొత్తులు వెలిగించి, దీపారాధన చేస్తే పుణ్యఫలాలు సిద్ధిస్తాయని కూడా భక్తుల నమ్మకం.కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు భక్తులకు ఎంతో ప్రీతికరమైనవి.

## శ్రీకాళహస్తి పరిధిలో లభించిన 20 ఎర్రచందనం దుంగలు తొమ్మిది మంది స్మగ్లర్లు అరెస్ట్

తిరుపతి నవంబర్ 5,

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ పరిధిలో 20ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 9మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వర రెడ్డి టీమ్ శ్రీకాళహస్తి అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టింది. వీరు బుధవారం తెల్లవారుజామున రాగిగుంట సెక్షన్, తీర్థాలపాల కోనకు చేరుకున్నారు. అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంబడించిన టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టి 9మందిని పట్టుకున్నారు. చుట్టుపక్కల పరిశీలించగా 20 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిలో ఇద్దరు తిరుపతి జిల్లాకు చెందిన వారు కాగా, ఏడుగురు తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వీరిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ శ్రీనివాసరెడ్డి, ఏసీఎఫ్ జె శ్రీనివాస్ వీరిని విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాళేశ్వరం అభివృద్ధి పనులల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి



జయశంకర్ భూపాలపల్లి.నవంబర్ 05,

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవాలయం అభివృద్ధి పనులలో పురోగతి, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, పంచాయతీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్?1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధి పనులలో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందించేయాలి కలెక్టర్ స్పష్టం చేశారు.అధికారులతో సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వేళ ఎల్లారెడ్డిలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

హైదరాబాద్ జూబ్లీహిల్స్, నవంబర్ 5

జూబ్లీహిల్స్ బైఎలక్షన్ నేపథ్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఎల్లారెడ్డి ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన బస్తీవాసులతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. బస్తీవాసులు మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడుతూ, “గత 25 ఏళ్లుగా ఎటువంటి ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోలేదు. అయితే, ఈ రెండు సంవత్సరాల్లోనే రోడ్ల పనులు ప్రారంభమయ్యాయి. మా ఎల్లారెడ్డి ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు పూర్తి మద్దతు ఇస్తాం. ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తాం” అని తెలిపారు. డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మైనార్టీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సమానాభివృద్ధి జరుగుతోంది” అని తెలిపారు. మైనార్టీ వర్గాల నాయకులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, “మా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలని అన్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్ విజేతకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ : కంటోన్మెంట్ నియోజకవర్గం లోని బాలంరాయికి చెందిన మంచోళ్ళ సాయికుమార్ థాయిలాండ్ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 1 వ తేదీ వరకు నిర్వహించిన వరల్డ్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ - 2025 లో భారతదేశం నుంచి కియో జపాన్ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఇండియా తరపున పాల్గొన్నారు .ఆ పోటీలలో సాయి కుమార్ గారు బంగారు పతకం సాధించి ఈరోజు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారిని కోచ్ షేక్ ఖలీం గారితో పాటు కలిసి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.సాయి కుమార్ ను,వారి కోచ్ షేక్ ఖలీం గార్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మనస్ఫూర్తిగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించి, తన వంతు మాత్రమే కాకుండా ప్రభుత్వం తరపున కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని చెప్పారు.

## అనంతగిరి అనంత పద్మనాభ దేవస్థానంలో భక్తుల సందడి

### కార్తీక పూర్ణిమ దీపోత్సవంలో మహిళలు

వికారాబాద్ నవంబర్ 5 అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ దేవస్థానం కార్తీక మాసం పున్నమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకోగా, ప్రత్యేక పూజలు, అర్చకుల వేదోచ్ఛరణల మధ్య శ్రద్ధాభక్తులతో కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక పున్నమి రోజున దీపాలు వెలిగించడం వలన అష్టైశ్వర్యాలు, సకల సంపదలు కలుగుతాయని నమ్మకం ఉండటంతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయం ప్రాంగణంలో దీపాల వెలుగులతో భక్తి భావాన్నికొలిదించారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు దీపాలు వెలిగిస్తూ, స్వామి దర్శనం పొందేందుకు దీర్ఘ క్యూల్లో నిలబడ్డారు.దీపాల వెలుగులతో సంపూర్ణంగా ప్రకాశించిన ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలరించింది. కార్తీక మాసంలో ఈ ప్రత్యేక దర్శించ జరగడంతో భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

# ధాన్యం తడిచిందని అధైర్యపడవద్దు

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

–రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు
–మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
–మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న



మంథని నవంబర్ 05,

వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని అన్నారు. రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగినీదని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారనీభించుకోవడం జరిగిందని తెలిపారు. . హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు సన్న వడ్లు క్వింటాల్ కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్శవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పాత్రికేయులకు పిలుపు: ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య



ఏలూరు,నవంబర్ 05(భారత శక్తి):ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) – విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్తాలాప్ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల్ని ఉద్దేశించి ప్రసంగి స్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని రాధాకృష్ణయ్య అన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యానికి తోడ్పడుతుందని, ఇందుకోసం పాత్రికేయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కోసం పీఐబీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ–విజయవాడ డైరెక్టర్ శ్రీ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన, వాస్తవాధారిత వార్తల్ని ప్రజలకు చేరువ చేసేందుకు పాత్రికేయులంతా కృషి చేయాలన్నారు. మీడియా ద్వారా పాత్రికేయులు ప్రజా సమస్యల్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. మీడియా రంగంలో చోటు చేసుకున్న ఆధునిక సమకాలీన మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్ కు సంబంధించిన పరిష్కార మార్గాలపై పాత్రికేయులకు రాష్ట్ర సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్ లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ శ్రీమతి అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు. నామమాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ డిస్టిక్ లీడ్ మేనేజర్ డి. నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ వంటి పథకాలపై అవగాహన, ప్రయోజనాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు. ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా, కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (%ూదీనూ%) గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ఇందులో నమోదు చేసుకునే ప్రక్రియ, ప్రయోజనాల గురించి, గర్భిణీ స్త్రీలకు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు వైద్య సదుపాయాల పరంగా అందజేస్తున్న సౌకర్యాలు, సదుపాయాల గురించి వివరించారు. మహిళల భద్రత, సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధి విధానాలు, వీటిని అనుసరించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ (ఉమెన్ ఒ చైల్డ్) తులసి తెలియజేశారు. జిల్లాలో వర్కింగ్ వుమెన్స్ కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు, బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల గురించి ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అవసరమైన వారికి ఉపయోగపడేలా పాత్రికేయులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు శ్రీ ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశుమందిర్ లో పౌర్ణమి వేడుకలు

## ఘనంగా కార్తీకపౌర్ణమి దేవయజ్ఞం



కరీంనగర్, నవంబర్5(భారతశక్తి ప్రతినిధి):

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా దేవయజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో తణుకు మహేష్ , బూత్కూరి సతీష్, సౌజన్య దీపిక, కర్నాటి శంకర్–సారిక, కార్యదర్శి కోల అన్నారెడ్డి, డా ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. యజ్ఞం అంతిమ లక్ష్యం దేవతలకు తృప్తి కలిగించడమే, మెప్పించడమే సాధారణంగా యజ్ఞం అనేది అగ్నివద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందంగట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (OTF) ఆధ్వర్యంలో కెనడా టొరంటో లో ఘనంగా దీపావళి వేడుకలు









( కెనడా నుండి ప్రత్యేక ప్రతినిధి):కెనడా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ () ఆధ్వర్యం లో దీపావళి పండుగ సంబరాలు టొరంటో లోని ఈస్ట్‌డేల్ ఆడిటోరియం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 1000 కి పైగా తెలుగు కమ్యూనిటీ బంధుమిత్ర పరివారం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భావన పగిడేలా, అపర్ణ కందుల, రిందా శాంతపురం , విలోక్ చల్ల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.వేదిక అందుబాటు సమస్యలు మరియు పండుగ కాలం కారణంగా ఈ సంవత్సరం దీపావళి వేడుకలను కొంచెం ఆలస్యంగా నిర్వహించడం జరిగింది. మీ సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు!

ఈ దీపావళి వేడుకలు ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మహిళా సమన్వయకర్తలు– ఝాన్సీ బదాపురి, దీప సూదిరెడ్డి, పద్మిని నారు, గీత రెడ్డిచెర్ల, శ్రీదేవి నీల, లావణ్య ఆలూరి జ్యోతి ప్రజ్వలనతో దీపావళి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని వయసుల తెలుగు పిల్లలు, కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. నృత్యాలు, సంగీతం, సంప్రదాయ కళారూపాలు వేడుకకు మరింత వైభవాన్ని చేకూర్చాయి.

ఈ సందర్భంగా సమన్వయకర్తలు ప్రవీణ్ నీల గారు, మురళీధర్ పగిడేలా గారు మాట్లాడుతూ , మన హైందవ సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే ఇలాంటి వేడుకల్ని నిర్వహించడం ద్వారా ఒంటారియో కెనడా తెలుగు ప్రజల సంఘటిత శక్తిని కొనియాడుతూ %ూఖీ% సంస్థకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకలకు విశిష్ట అతిథులుగా %×జ×జ×% బ్యాంకు కెనడా %జజుూ% హిమదర్ మద్దిపట్ల గారు, వారి సతీమణి అనిత గారు, ముఖ్య అతిధులుగా %ూఅషెవతీఅస్త్ర వీూ% జునైటా నాథన్, రీజినల్ కౌన్సిల్ మలీహా షాహిద్ హాజరయ్యారు.

హిమదర్ గారు మాట్లాడుతూ ఇండో%-%కెనడియన్ల అభివృద్ధికి %×జ×జ× ధీుఅని ఝుఋఝు% అండగా నిలుస్తుంది. అలాగే %×జ×జ×% బ్యాంకు వివిధ సేవల ద్వారా మన కమ్యూనిటీ కి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడతామని, ఒంటారియో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేస్తున్న సంస్థని కొనియాడారు. %వీూ% జునైటా గారు ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ వేడుకల నిర్వహణకు చేయూతసాయం సమకూర్చిన – %×జ×జ×% బ్యాంక్ కెనడా, రామ్ జిన్నాల, గెట్ హెూమ్ రియాల్టీ (రఘు జూలూరి, రమేష్ గొల్లు, ఆనంద్ పేరిచర్ల), తెలుగు ఫుడ్స్, సుష్మ వరదరాజన్, కల్పేష్ పటేల్, కృష్ణ కుమారి కోటేరు, %చీజూూ% రాంబాబు, రవికిరణ్ ఇప్పిలి, శాయంతన్ మహేషన్, డా" సౌజన్య కాసుల, మురళి కృష్ణ రాతేపల్లి, అబ్దేల్ బెనుటాఫ్, భరత్ కుమార్ సత్తి, హైదరాబాద్ హౌస్, మధురం, ఇంద్రప్రస్థ రెస్టారెంట్, ఆహా రెస్టారంట్, ప్రాజెక్ట్ సి, బ్రైట్ బెలూన్స్ ఝాన్సీ, జస్ట్ ఇమ్మిగ్రేషన్, %ూఖీ% ఫుడ్ పార్టనర్ నవరస ఇండియన్ రెస్టారంట్, భీమాస్, స్వచ్ఛిఫై, రేడియో భాగస్వామి–మార్నింగ్ రాగ, శ్రీనివాస్ కల్లెం, కేశవ్ మందాడి, బాలాజీ రాజగోపాల్, ప్రియ లను %ూఖీ% సమన్వయకర్తలు కలిసి శాలువాలతో సత్కరించి ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మొమెంటోలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో కెనడా – ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు మురళీధర్ పగిడేలా, నివాస్ నారు, శ్రీని ఇజ్జాడ, ప్రవీణ్ నీల, ప్రసాద్ ఘట్టి, చంద్ర చల్లా, దీప–నవీన్ సూదిరెడ్డి, మురళి రెడ్డిచెర్ల, వరలక్ష్మి గంధం, మంజూష చేబ్రోలు, భరత్ వేంకటాద్రి, ఝాన్సీ బదాపురి, మహీధర్ ఆలూరి, కళ్యాణ్ కస్తూరి మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




ఈ వేడుకల సందర్భంగా స్థానిక వర్తకులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన విక్రేత కేంద్రాలు కూడా ప్రేక్షకులను ఆకర్షించాయి. కార్యక్రమానికి విచ్చేసిన వారికి రాఫెల్ డ్రా నిర్వహించి 20కి పైగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.

అయిదుగంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ %ూఖీ% ఫుడ్ పార్టనర్స్ నవరస రెస్టారంట్ సౌజన్యంతో ఉచితంగా రుచికరమైన తెలుగింటి భోజనం, తినుబండారాలు, తేనీరు ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రవీణ్ నీల గారు మాట్లాడుతూ టొరంటో లో చలి వాతావరణం లో కూడా వెయ్యికి పైగా తెలుగు వారు పాల్గొనడం శ్లాఘనీయమే అంటూ దీపావళి ఆనందం అందరికీ శాంతి, సుసంపన్నతను చేకూర్చాలని ఆకాంక్షించారు.

ఏ దేశ మేగినా, ఎందుకాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలుపురా నీ జాతి నిండు గౌరవము అన్న విధంగా దీపావళి వేడుకలు కెనడా టొరంటో ఘనంగా నిర్వహింపబడినవి.

# మణుగూరులో శైవ క్షేత్రాలకు కార్తీక శోభ

**-పోటెత్తిన భక్త జనసందోహం**
**-శివ,కేశ నామాలతో పులకించిన ఆలయాలు**
**-మార్మోగిన శివనామస్మరణం**
**-దీపాలు వెలిగించి దీపారాధన చేసిన మహిళలు**

మణుగూరు, నవంబర్ 05 (భారతశక్తి): మండలంలోని శైవ క్షేత్రాలకు కార్తీక శోభ సంతరించుకుంది. పాత మణుగూరు లోని స్వయంభుగా వెలసిన శ్రీ నిలకంఠేశ్వర స్వామి, కొండాయిగూడెంలోని శ్రీ భ్రమరాంబ సమేత వైద్యనాథ లింగేశ్వర స్వామి, గుట్టమల్లారం లోని గాయత్రి మాత ఆలయంలో ప్రతిష్టించిన శివాలయం, సమితిసింగారం పంచాయితీ లోని అశోక్ నగర్ లో వెలసిన భవాని శంఖర్ ఆలయం, పివి కాలనీ లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివ, కేశవులను ఆరాధించే మాసం కార్తీక మాసం. ఈ మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమిని భక్తులు అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల పరిసర ప్రాంతాల నుండి పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించడానికి వందలాది మంది భక్తులు తెల్లవారుజామున 4 గంటల నుండి పుష్కర ఘాటులు వద్ద గోదావరిలో స్నానమాచరించి పునీతులయ్యారు. అనంతరం నేతిలో ముంచిన 365 వత్తుల దీపాలను పసుపు, కుంకుమలతో అలంకరించి గోదావరిలో వదిలారు. గోదావరి తీరం శివ, కేశవుల నామంతో పులకించింది. గోదావరి తీరం భక్తులతో భక్త గోదావరిగా మారింది. మండల ప్రజలకు, భక్తులకు పరిసరాల్లో ఉన్న శైవ క్షేత్ర ఆలయాలు బుధవారం తెల్లవారుజామున 3.30 గంటల నుండి భక్తుల దర్శనార్థం తెరిచి ఉంచారు. ఉదయం 4 గంటల నుండే శివ లింగాలను దర్శించుకునేందుకు భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. శివాలయాలలో పార్వతి పరమేశ్వరుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ధ్వజ స్తంభాల వద్ద పవిత్ర



దీపాలను వెలిగించి దీప పూజలు, పరిసర ప్రాంతాల్లో ఉన్న పుట్టల వద్ద గుడ్లు, పాలు పోసి, నువ్వులతో కలిపిన సలివిడిని నాగేంద్రుడికి నైవేద్యంగా సమర్పించారు. శివయ్యకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వయంభుగా వెలసిన పాతాళ నిలకంఠేశ్వర స్వామిని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి దంపతులు, సిఐ దంపతులు దర్శించుకున్నారు. గర్భగుడి ఆలయంలో శివలింగానికి ఆలయ అర్చకులు రామచంద్రమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాలతో శివలింగానికి అభిషేకం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు శ్రీ నిలకంఠేశ్వర స్వామి ద్విలింగ దర్శనమిచ్చారు. భక్తులు ద్విలింగ స్వరూపుడిని దర్శించుకొని తరించి పోయారు. దేవస్థానం అధీనం లో ఆలయాలకు కమిటీ వారు, నిర్వాహకులు దేవాలయాలకు విద్యుత్ దీపాల అలంకరణ చేశారు. భక్తులకు అసౌకర్యం, ఎటువంటి అవాంతరాలు కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 6:30 గంటలకు జ్వాల తోరణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ, భక్తులు తోపులాట జరగకుండా క్యూ లైన్లో వెళ్లేందుకు సహకరించారు.

## టెన్త్ విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి నజరానా

### -12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం


కరీంనగర్, నవంబర్5 (భారతశక్తి ప్రతినిధి):



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోదీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

## విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి

పోరుమామిళ్ళ,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 05:



పొలంలో కి వస్తున్న అడవి జంతు వుల భారీ నుండి వంటలు కాపాడుకునే ప్రయత్నం లో వేసిన విద్యుత్ తీగలు తగిలి వరికుంట్ల జయన్న అనే వ్యక్తి మృతిచెందారు. కాశినాయన మండలం వరికుంట్ల గ్రామానికి చెందిన వరికుంట్ల జయన్న అనే వ్యక్తి తన పొలంలో అడవి జంతు వుల నుండి వంటలు కాపాడుకు నేందుకు బీడు భూమిలో గుంతలు తీసి కట్టలు ఏర్పాటు చేసి,విద్యుత్ తీగ లు తగిలించే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయాన్ని గమనించిన స్థానికులు తెలుసుకున్న బంధువులకు సమాచారం అందించారు. ఈవిషయమై కాశినాయన పోలీసులకు బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వచ్చి పరిశీలించి విచారణ చేస్తున్నారు.

## జోనల్ లెవెల్ క్రీడల ప్రారంభోత్సవానికి మంత్రులు : డిసిఓ వెంకటేశ్వర్లు

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 5 (భారత శక్తి):



ములుగు మండలం జాకారం గ్రామ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో నేడు జరగనున్న 11వ జోనల్ లెవెల్ క్రీడల ప్రారంభోత్సవానికి మంత్రులు హాజరవుతున్నట్లు ములుగు డిసిఒ డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం గురుకులంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణ ఆదిత్య 2025 బి 2026 సంవత్సరానికి గాను ఆదేశాలు జారీ చేయగా, కాళేశ్వరం జోన్ నుంచి జిల్లాల నుండి మొత్తం 11 విద్యాసంస్థలు తరుపున 85 మంది చొప్పున అండర్ 14 అండర్ 17 అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగా మూడు రోజులు ఆడనున్నారన్నారు. సెక్రటరీ ఆదేశాల మేరకు అన్ని వసతుల ఏర్పాట్లతో పాటు, క్రీడలకు కావలసిన స్థలం కేటాయించడం జరిగిందని, నేటి క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రెవెన్యూ, పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులతో పాటు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,ఎస్పీ శబరిష్ హాజరవుతారని తెలిపారు.. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుందనీ, అదేవిధంగా మంచి వసతులు కల్పించబడతాయన్నారు. మూడు రోజులపాటు మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా డిసిఓ గోల్కొండ బిక్షపతి , క్రీడల ఇంచార్జి పీడీ వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, అధ్యాపక బృందం ఆర్ వెంకటేశ్వర్లు,సురేష్ బాబు ప్రభాకర్ శ్రీను సుధాకర్ ఉపాధ్యాయులు యాదగిరి రామచంద్రం బ్రహ్మచారి రజిని మమత సదయ్య దయానంద్ ముఖేష్ పిటి చంద్రమౌళి పుల్లయ్య తదితర బృందం పాల్గొన్నారు.

# ఓ విద్యార్థి.. విజయం సాధించాలంటే

## "మెదడు విలువ తెలుసుకో - నీలో దాగి ఉన్న శక్తిని మేల్కొలుపు!"

"ప్రతి విద్యార్థి మెదడు ఒకే రకమైన శక్తితో పుడుతుంది, తేడా దానిని ఎలా వినియోగిస్తామన్నదే."

"మెదడు అద్భుతం %-% మనలోని సూపర్ కంప్యూటర్"

మనిషి మెదడులో సుమారు 100 బిలియన్ న్యూరాన్స్ ఉంటాయి, ప్రతి న్యూరాన్ మరో వెయ్యి న్యూరాన్లతో కలుస్తుంది.

దీంతో సుమారు 100 ట్రిలియన్ కనెక్షన్లు ఏర్పడి ఒక అద్భుతమైన సమాచార జాలం (information network) ఏర్పడుతుంది.

మన మెదడు 2.5 మిలియన్ గిగాబైట్ల సమాచారాన్ని నిల్వ చేయగలదు.

ఇది రోజుకు వందల ఆలోచనలను ప్రాసెస్ చేస్తుంది. ఒక చిత్రాన్ని గుర్తించడానికి కేవలం 13 మిల్లీసెకన్లు మాత్రమే పడుతుంది.

అయితే పరిశోధనలు చెబుతున్న విషయాల ప్రకారం సుమారు 70,000 ఆలోచనల్లో 60%-70% నెగిటివ్ ఆలోచనలే ఉంటాయని,

అందుకే విజయం సాధించాలంటే సానుకూల ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలి.

మరెలా సాధించాలి... జ్ఞాపక శక్తి ఒక ఆయుధం.

మన జ్ఞాపకశక్తి మూడు దశల్లో పనిచేస్తుంది:

మొదటిది సెన్సరీ మెమరీ (ఇంద్రియ జ్ఞాపకం) ఇదిమన చుట్టూ వినిపించే, కనిపించే సమాచారం మొదట ఇక్కడ నిలుస్తుంది.ఇది కేవలం కొన్ని సెకన్లపాటు మాత్రమే ఉంటుంది.దృష్టి పెట్టినప్పుడే ఆ సమాచారం తర్వాతి దశకు వెళుతుంది.

రెండవది షార్ట్ టర్మ్ మెమరీ (తాత్కాలిక జ్ఞాపకం)ఇది తాత్కాలికంగా 7 విషయాలు మాత్రమే గుర్తుంచుతుంది.పునశ్చరణ చేయకపోతే అవి మాయం అవుతాయి.సారాంశం రాయడం, పునరావృతం చేయడం ఈ జ్ఞాపకాన్ని బలపరుస్తాయి.

చివరిది లాంగ్ టర్మ్ మెమరీ (దీర్ఘకాల జ్ఞాపకం)ఇది మన జ్ఞాన భాండాగారం.ఇక్కడ నిల్వయిన సమాచారం నెలలు, ఏళ్లు లేదా జీవితాంతం గుర్తుంటుంది.పునశ్చరణ, అనుభవం, భావోద్వేగ అనుబంధం దీన్ని దీర్ఘకాలంగా ఉంచుతాయి.

ఉదా: సైకిల్ తొక్కడం మర్చిపోం ఎందుకంటే అది అనుభవానికి సంబంధించినది.

మెదడుకు శిక్షణ ఇస్తే జ్ఞాపకం పెరుగుతుంది.

మెదడుకి శిక్షణ ఇచ్చే సులభ మార్గాలు తెలుకోవడం ద్వారా విద్యార్థులు విజయనికిచేరువ కావచ్చు.

విద్యార్థుల కోసం మూడు శాస్త్రీయ పద్ధతులు ఉన్నాయి.వీటిని ఉపయోగించుకోవడం వల్ల లబ్దిపొందవచ్చని రుజువైంది.

1.విజువలైజేషన్ (చిత్రరూప ఆలోచన):

చదివినది మనసులో చిత్రంగా ఊహించుకోవడం అంటే ఉదాహరణ గా అణువు అంటే చిన్న సౌరవ్యవస్థగా ఊహించండి.

2.చాంకింగ్ (భాగాలుగా విభజించడం):

పెద్ద పాఠాలను చిన్న భాగాలుగా విభజించి చిన్న భాగాలపై దృష్టి పెట్టడం వల్ల లబ్ధి పొందవచ్చు.

3.తిరిగి నేర్పండి (ఇతరులకు చెప్పడం):

మీరు నేర్చుకున్నది ఇతరులకు వివరించండి.

అలా చెప్పడం ద్వారా ఆ సమాచారం 90% వరకు గుర్తు ఉంటుంది.ఇలానే మరొక విధానం అవలంభించడం వల్ల విద్యార్థుల మెమోరి మెరుగవుతుంది.ఇదిచదివినదాన్ని 5 నిమిషాలు రివిజన్ చేస్తే, అది షార్ట్ టర్మ్ నుండి లాంగ్ టర్మ్ మెమరీకి మారుతుంది.

"తల్లిదండ్రుల పాత్ర %-% మెదడుకు సహజ మద్దతు"

తల్లిదండ్రులు పిల్లల మెదడును ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు.మరి వారు ఏమిచేయాలో చూద్దాం.ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, విమర్శించకుండా ప్రోత్సహించడం,సరైన ఆహారం అందించడం, 7%-%8 గంటల నిద్ర ఉండేలా చూడడం,పాజిటివ్ మాటలతో ప్రేరేపించడం ఇలా చేయడం వల్ల విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరిగి వారు విజయానికి దగ్గర కావొచ్చు.

"నువ్వు చేయగలవు" అన్న ఒక మాట పిల్లల్లో డోపమైన్ అనే ప్రేరణా రసాయనాన్ని విడుదల చేస్తుంది.అది మెదడులో ఆత్మవిశ్వాసం పెంచి, చదువుపై దృష్టి కేంద్రీకరిస్తుంది.విద్యార్థులు కూడా మరికొన్ని చిట్కాలు పాటించడం వల్ల జ్ఞాపక శక్తిని మెరుగు పరుచుకోవచ్చు.నీ మెదడు నువ్వు చెప్పిన మాటలనే నమ్ముతుంది కాబట్టి"నేను చేయలేను" అనడం బలహీన సంకేతం"నేను నేర్చుకుంటున్నాను" అనడం విజయానికి సంకేతం కాబట్టి మీ

ప్రతి సానుకూల ఆలోచన మెదడులో కొత్త మార్గాలను సృష్టిస్తుందనీ గుర్తుంచుకోవాలి.

మెదడు నిల్వ సామర్థ్యం 2.5 మిలియన్ GB,సమాచార ప్రసారం వేగం: 268 mph,

రోజుకు సగటు 70,000 ఆలోచనలు,వాటిలో 60%-%70% నెగటివ్ ఆలోచనలే అనిపరిశోధనలో తేలింది కాబట్టి వాటిని సానుకూలంగా మార్చడం నేర్చుకుంటే విజయం మన ముందరే ఉంటుందని గుర్తుంచుకోవాలి.

ప్రతి విద్యార్థి "మెదడు" ఒక అద్భుత శక్తికేంద్రం.తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల క్రమబద్ధ సాధన , సానుకూల దృష్టి కలిస్తే విజయానికి చేరుకున్నట్లె అని గమనించాలి.విజయం అంటే పెద్ద మెదడు కలిగి ఉండటం కాదు.దానిని తెలివిగా వినియోగించడం నేర్చుకోవడమే నిజమైన విద్య!

విజయం అంటే తెలివిగా ఆలోచించడం, సానుకూలంగా కొనసాగడం.


జైనుద్దీన్ మహ్మద్
Certified Career Analyst and
Counsellor of International studies.
9392418552



## హనుమకొండ లో హొటల్ కాకతీయ 369 మినీ బంకేట్ హల్ ప్రారంభం

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్5

హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ మెయిన్ రోడ్డులో నిర్వాహకులు ప్రోపరేటర్ కంచి సూర్యతేజ కల్పన దంపతులు నూతన హొటల్ కాకతీయ 369 మినీ బంకేట్ హల్ ను బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ప్రోపరేటర్ కంచి సూర్యతేజ మీడియాతో మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు,నగర ప్రజలకు శుచి,రుచికరమైన



టిఫిన్స్, భోజనం,తండూరి,బిర్యానీచైనీష్,

తదితర వంటకాలను నాణ్యతతో వినియోగదారులకు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంచి మాధవిలత,బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. 120 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేపట్టారు.ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, ప్రకాశం జిల్లాలోని ఒంగోలు, విజయనగరం జిల్లాలోని భోగాపురం తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష రూపాయల విరాళం

వేములవాడ, నవంబర్ 5 (భారత శక్తి) : హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్, మాలతి దంపతులు



బుధవారం కుటుంబ సమేతంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్ కి ఈ విరాళాన్ని అందజేశారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సారంగాపూర్ సుప్రసిద్ధ అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 5 (భారత శక్తి):సారంగాపూర్ మండలం లోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్టాపన వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కూచాడి శ్రీహరి రావు గారి ఆధ్వర్యంలో 06/11/2025 గురువారం మహా అన్నదానం కలదు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొని అన్నప్రసాధాన్ని స్వీకరించలని కోరారు.


మంగళవారం రెండవరోజు ఉదయం వేదపండితులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల మధ్య వేదపండితుల మంత్రోత్సవాలతో నిత్యవిధి,చండీపారాయణ,సహస్రకలశస్థాపన,చండీ హెూమం,విగ్రహాల ధాన్యదివాసం చేసారు.ఈ కార్యక్రంలో ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్,ఈఓ మాల ధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన విజయవంతం చేయలని కోరారు.



## అట్టహాసంగా ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్ ప్రారంభించిన వరంగల్ చక్రి

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్5:

హనుమకొండ కిషన్ పుర పోలీసు హెడ్ క్వార్టర్స్ ఎదురుగా గల జీఎంఆర్ కాంప్లెక్స్ 4 వ అంతస్థులో నిర్వాహకులు ప్రోపరేటర్ న్యాలమడుగుల వినయ్ కుమార్ నూతనంగా ఏర్పాటు ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ చక్రి బుధవారం రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోపరేటర్ న్యాలమడుగుల వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వరంగల్ పట్టణంలో యువతీ యువకులు జరుపుకోనే బర్త్ డే పార్టీలను,మ్యారేజ్ డేస్ పార్టీలను నూతనంగా ప్రారంభించిన ఓజి మెమోరీస్ ప్రైవేట్ పార్టీ థియేటర్స్ ఖుషి,హ్యాపీడేస్ రూమ్స్ లో ఆనందంగా జరుపుకోవాలని కోరారు.ప్రారంభోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్లు,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రోపరేటర్ వినయ్ కుమార్ తెలిపారు.



## వేములవాడ నేతలు జూబ్లీ బాట



వేములవాడ, నవంబర్ 05 (భారత శక్తి ): రాజధాని హైదరాబాద్ లో హెూరాహెూరీగా జరుగుతున్న జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారంలో బుధవారం రోజున వేములవాడ నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే,ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వేములవాడ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నేతలు జూబ్లీహిల్స్ లోని తమకు అప్పగించిన ప్రాంతాల్లోనే తిష్ట వేసి ప్రచారంలో తిరుగుతు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ,అక్కడే మకాం వేసి తీరికలేని షెడ్యూల్ తో బిజీబిజీగా గడపుతున్నారు, అలాగే తమ అభ్యర్థి గెలుపు కోసం జిల్లాలోని ఆయా మండలాల్లో తమ సన్నిహితులు,బంధువుల వారి ఇళ్లల్లో జరిగే శుభకార్యాలకు సైతం హాజరు కాకుండా జూబ్లీహిల్స్ లో తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిళ నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రచారంలో పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఫ్రీ బస్సు ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు వంటి ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి రాంబాబు గౌడ్, సయ్యద్ సాబీర్, మర్రిపల్లి రాజు, తోటరాజు, పల్లపు రాజేందర్, దూరం భూమేష్ గౌడ్, మారంపల్లి రాజయ్య, అతహూర్ రెహమాన్, కొండ శేఖర్, పెండ్యాల ప్రకాష్, గుడిసె కరుణాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు ప్రాధాన్యత కాంగ్రెస్ తోనే సాధ్యం

### మంత్రి అజారుద్దీన్ సన్మానించిన డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్

కరీంనగర్, నవంబర్5(భారతశక్తి ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ గుర్తుచేశారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, దానికి నిదర్శనమే నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో మంత్రి అజారుద్దీన్ ను ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిరాజు హుస్సేన్ మాట్లాడుతూ మైనార్టీల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనమే ప్రముఖ మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి లభించడమేనని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి హైదరాబాద్ వాసిగా తెలంగాణ రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఘనత అజారుద్దీన్ కు దక్కుతుందని పేర్కొన్నారు. క్రికెట్ లో ఏ విధంగానైతే ప్రతిభ చూపి పేరు సంపాదించారో మంత్రిగా మంచి పేరు తీసుకొస్తారని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా అజారుద్దీన్ నియమితులు కావడంతో మైనార్టీలకు ఇంకా మరింత అండా దండ లభించిందన్నారు. మైనార్టీలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తారని, మైనార్టీ శాఖను మంత్రి అజారుద్దీన్ దేశంలోనే శాఖను నిలబెడతారని నమ్మకం ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. జూబ్లీహిల్స్ లో ఓడిపోతున్నామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు అవాకులు చావాకులు పేలుచుతున్నారని



మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలోనే అజారుద్దీన్ మంత్రి పదవి ఇచ్చారని ఆరోపణలు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. నీచమైన ఆరోపణలు చేయడంలో బీఆర్ఎస్ నేతలు ముందుంటారని జూబ్లీహిల్స్ లో ఓడిపోతామని పస్ట్రేషన్లో ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదన్నారు. జూబ్లీహిల్స్ లో బీ ఆర్ ఎస్ కు ఆదరణ కరువైందని, ఓటర్లు అభ్యర్థికి దూరంగా ఉంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు అజారుద్దీన్ పై ఇష్టం వచ్చినట్లు ఆరోపణ లు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సిరాజు హుస్సేన్ సూచించారు.

## రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీఏ సభ్యుల శిక్షణలో రాష్ట్ర మంత్రి పొన్నం

కరీంనగర్, నవంబర్5(భారతశక్తి ప్రతినిధి):రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కింది స్థాయిలో రవాణా శాఖాధికారులతో సమన్వయం చేసుకునేలా ఆర్టీఏ సభ్యులకు అవగాహన శిక్షణ నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో విస్తృత ఆవాహన కల్పించి రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బుధవారం

తెలంగాణ రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఖైరతాబాద్ లోని హెూటల్ మెర్క్యూరీ లో తెలంగాణ రాష్ట్ర ఆర్టీఏ మెంబెర్స్ ( రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్స్) కి రోడ్డు బద్రత పై తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించాల్సిన అంశాలపై యూనిసెఫ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ లతో శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ కరీంనగర్ జిల్లా మెంబర్ పడాల రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల నుండి రాజధాని వరకు స్కూల్ ,కాలేజి ,ఇతర విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.చనిపోయే కేసుల్లో రోడ్డు ప్రమాదాల వల్లే అధికంగా ఉన్నాయనీ, ఆర్టీఏ మెంబెర్స్ కి యూనిసెఫ్ శిక్షణ మంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు ప్రమాదాల్లో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించాలినీ సూచించారు.ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుండడం మరణాల సంఖ్య రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా జరుగుతుండడంతో రవాణా శాఖ అప్రమత్తమైందనీ, రవాణా శాఖ చేస్తున్న కార్యక్రమాలు రవాణా శాఖ అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ గ్రామీణ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేలా యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ నాన్ ఆఫీసియల్ మెంబెర్స్ కి తెలియజేస్తామని చెప్పారు. ఇటీవల కర్నూలు బస్సు ప్రమాదం ,చేవెళ్ల బస్సు ప్రమాదాలు జరిగిన తీరు పై మంత్రి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి స్కూల్ లు కాలేజీలు ,విద్యా సంస్థల్లో రోడ్డు నిబంధనల పై వ్యాస రచన



పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం, కరపత్రాలు పంపిణీ చేసి, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డుప్రమాదంలో లక్షా 50 వేల రూపాయలు 8 రోజుల్లో చికిత్స కు అందిస్తారని సూచించారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారం 10-19 సంవత్సరాల్లో మరణిస్తున్న వారు రోడ్డు ప్రమాదాలు కారణమని తెలిపారు .రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యూనిసెఫ్ మూడు దేశాల్లో అవగాహన కల్పించడానికి ఎంపిక చేయగా మన దేశం నుండి అహ్మదాబాద్ , ముంబై , హైదరాబాద్ పట్టణాలను ఎంపిక చేసినట్టు తెలిపారు.దేశంలో సగటున 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,దేశంలో 477 మరణాలు ప్రతి రోజూ సగటున రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారనీ పేర్కొన్నారు.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై స్కూల్ లు , కాలేజీల్లో అవగాహన కల్పించాలన్నారు.రోడ్డు బద్రత నిబంధనలు తెలవాలంటే విద్యార్థి దశ నుండి ప్రవర్తన ముఖ్యమైందని అందులో భాగంగా ఆక్టివ్, బ్లీడింగ్, కంట్రోల్ ప్రోగ్రాం అమలు చేయాలని సూచించారు.శిక్షణ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ లు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద బుధవారం అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.సూర్యాపేట పట్టణానికి చెందిన కొంపెల్లి ఉషారాణి కుమారుడు కొంపెల్లి అనిల్ రెడ్డి, ఆశ్రిత రెడ్డి, స్నేహిత్ రెడ్డి లు అమెరికాలో నివాసం ఉంటూ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరాములింగేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వాములకు, అన్ని మాల ధారణ స్వాములకు, అన్నప్రసాద వితరణ చేశారు. సుమారు 1000 మంది స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసి అనంతరం ఉషారాణి మాట్లాడుతూ ఈరోజు మా కుమారుడు కుటుంబ సభ్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వాములందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. అన్నదానం గొప్పదానంగా భావించి స్వాములు అందరికీ సేవ చేయాలనుకున్నామని మన సేవలను ఆ దేవుడు ఎప్పుడు గుర్తిస్తాడని తెలియజేశారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో పాటు అన్ని మాల ధారణ స్వాముల ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు... అనంతరం కుటుంబ సభ్యులు స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అనిత, సురేందర్ రెడ్డి, భవిష్య, నవీన, నవీన్ రెడ్డి,ప్రశాంత, వేణు, వాసవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

## -రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు:ఎస్పీ నరసింహా

సూర్యాపేట,భారతశక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5:

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతుందని సూర్యాపేట ఎస్పీ నరసింహా బుధవారం నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రోడ్డు ప్రమాద స్థలాలను మరియు బ్లాక్ స్పాట్స్ తిరుమలగిరి ఎక్స్ రోడ్డు, తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి,డి కొత్తపల్లి, అడవివెంల ఎక్స్ రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు సలహాలు అందించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు పోకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని



అందుకోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమైన కూడళ్ళు, రోడ్డు క్రాసింగ్ లు, గ్రామాల వద్ద, మూల మలుపుల వద్ద ఎక్కువ మొత్తంలో లైటింగ్ పెంచాలని స్పీడు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రమాదాలకు గల కారణాలను నివృత్తి చేసుకొని లోపాలను సవరించడం చెట్ల పొదలు తొలగించడం, లైటింగ్స్ ఏర్పాటు చేయడం, బారికెట్స్ ఏర్పాటు చేయడం, డైవర్షన్ గుర్తులు, రోడ్డు నిబంధనల సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని కోరారు. అజాగ్రత్త అధిక వేగం కారణంగానే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని కోరారు. వ్యవసాయ సంబంధ పనులకు వెళ్లే రైతులు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దు అని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకున్న జాగ్రత్తలు ప్రాణాలు కాపాడుతాయని అశ్రద్ధగా ఉంటే రోడ్డు ప్రమాదాలను బారిన పడతారని అన్నారు.

డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సైలు,తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు కన్నుల పండుగగా రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం

కరీంనగర్, నవంబర్5 (భారతశక్తి ప్రతినిధి):

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. సత్యనారాయణ స్వామి వ్రతాలకు నేడు శ్రీ మహాశక్తి దేవాలయంలో తెలంగాణ అన్నవరంగా మారింది. దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా



జరిగింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో ఆలయ వేద పండితులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల, సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా భార్యాభర్తలు ఆనందంగా ఉండేందుకు ఈ సత్యనారాయణ స్వామి కాపాడుతారని హిందువుల విశ్వాసం. ప్రజల యొక్క పాపాలను, బాధలను, కష్టాలను తీర్చే వ్రతం ఈ సత్యదేవుని వ్రతమని సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునికి చెప్పినట్లు పురాణాలు మనకు చెబుతున్నాయి. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బుధవారం రోజున చేపట్టిన శ్రీరమా సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలోచి అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీర్వదించారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు తులసి చెట్టు వద్ద వివిధ దేవతా వృక్షాల వద్ద కార్తీకదీపం వెలిగించి మొక్కులు చెల్లించారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన ప్రధాన అంశం. ఎవరైతే ఆలయాల్లో లేదా పవిత్ర స్థలాల్లో దీపాలను దానం చేస్తారో వారికి కోటి జన్మల పుణ్యం లభిస్తుందిని, ఈ దీపం మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తద్వారా మోక్ష ప్రాప్తికి దారి చూపుతుందని హిందువుల విశ్వాసం. అనేకమంది భక్తులు దేవాలయంలో దీప దానాలను అందించారు.

# బాన్సువాడ శాసన సభ్యులు, పోచారం శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ఉచిత చేప పిల్లల విడుదల


కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 05: బుధవారం బాన్సువాడ కల్కి చెరువులో



25,549 (80 నుండి 100 మీ.మీ) చేప పిల్లలను విడుదల చేసిన శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పథకాలు సక్రమముగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. చెరువులు మధ్య దళారులకు ఇవ్వకుండా సహకార సంఘాల సభ్యులు మాత్రమే చేపలు పెట్టుబడి చేసుకొని మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఆన్నారు.

ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్, విక్టర్, డిప్యూటి కలెక్టర్ రవితేజ, జిల్లా మత్స్య శాఖ అధికారి, పి. శ్రీపతి, మత్స్య అభివృద్ధి అధికారి, నిజాం సాగర్ కే.డోలిసింగ్, మత్స్య క్షేత్ర అధికారి ఏ.ప్రవీణ, మత్స్య శాఖ సహాయకులు, సురేష్, జయరాం , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సత్య నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, పసుపుల సాయిలు, ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యకులు పల్లి కొండ సాయిబాబా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, నవంబర్ 05(భారత శక్తి) : జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో అమలులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై అన్ని డివిజన్ల ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా 33 స్మార్ట్ కిచెన్ షెడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు అందులో ఇప్పటికే 23 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులు ప్రారంభం అయి వివిధ దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల షెడ్ల నిర్మాణ పనులను కూడా రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే పరికరాల కోసం టెండర్, కొనుగోలు మొదలైన అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు తింటున్నారా ? లేదా ? అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను కూడా సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పీడి రాజరత్నం, సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపే ఓటర్ల చూపు,కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం మంత్రులతో వెలిచాల ప్రచారం

కరీంనగర్, నవంబర్5(భారతశక్తి ప్రతినిధి):



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామని చెప్పారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథ్ సంపత్ కుమార్, కార్పొరేషన్ల ఛైర్మన్ లతో పాల్గొన్నారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవును హైదరాబాద్ యూసుఫ్ గూడలోనీ స్వగృహంలో వెలిచాల కలిశారు. ఈ సందర్భంగా అభ్యర్థి ప్రచారం తీరు.. ప్రజలు ఓటర్ల స్పందన కాంగ్రెస్ కు రోజు పెరుగుతున్న బలము స్టాటజీ పై నవీన్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తో ప్రత్యేకంగా సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా మాట్లాడారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ జగపతిరావు కుటుంబానికి జూబ్లీహిల్స్ తో ప్రత్యేక అనుబంధం ఉందని వివరించారు. దీంతోపాటు చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబానికి అనేక ఏళ్ల నుంచి ఆత్మీయత అనుబంధం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ అనుబంధం తోనే నవీన్ యాదవ్ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తున్నానని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోనే నివసించామని, చిన్నప్పటి నుంచి ఈ ప్రాంతం పై ఎంతో మమకారం ఉందని చెప్పారు. ఆ పరిచయాలతో నవీన్ యాదవ్ గెలుపునకు తన శక్తియుక్తుల పని చేస్తున్నానని చెప్పారు. చిన్న శ్రీశైలం యాదవ్ కు రాజేందర్రావు హామీ ఇచ్చారు. ప్రచారసభలు సమావేశాలకు వస్తున్న జన ప్రభంజనాన్ని చూస్తే నవీన్ యాదవ్ గెలుపు ఎప్పుడో ఖరారు అయిందని భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓటర్లు కాంగ్రెస్ వైపే మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కు రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో విస్తృతంగా ప్రచార నిర్వహిస్తున్నామని చెప్పారు.

# 10 రూపాయల నోటు పై ఉన్న కోణార్క్ చక్రం గురించి తెలుసా.??

## "మన వారసత్వ సంపదని,మన నోట్లపై మన చరిత్రను తెలుసుకుందాం"



కోణార్క్ సూర్య దేవాలయం 13వ శతాబ్దపు హిందూ సూర్య దేవాలయం.ఇది భారతదేశంలోని ఒడిశా రాష్ట్రంలోని పూరి జిల్లా తీరప్రాంతంలో పూరి నగరానికి ఈశాన్యంగా 35 కిలోమీటర్ల దూరంలో కోణార్క్ వద్ద ఉంది. ఆలయం సుమారు 1250 %దీజ% లో తూర్పు గంగా రాజవంశానికి చెందిన రాజు నరసింఘ దేవ1 నిర్మించినట్టు తెలుస్తుంది. సూర్యుడికి అంకితం చేయబడిన ఈ ఆలయ సముదాయంలో శిథిలం కాగా మిగిలి ఉన్నది 100 అడుగుల (30 మీ) ఎత్తైన రథంలా కనిపిస్తున్న ఒక అద్భుత కట్టడం. ఇందులో ఎన్నో చక్రాలు మరియు గుర్రాలు రాతితో చెక్కబడి ఉన్నాయి. ఒకప్పుడు 200 అడుగుల ఎత్తులో ఉన్న ఆలయంలో ఎక్కువ భాగం ఇప్పుడు శిథిలావస్థలో ఉంది. ముఖ్యంగా అభయారణ్యంపై ఉన్న పెద్ద షికారా టవర్,ప్రస్తుత ఉన్న నిర్మాణాలు మరియు వాటి సంక్లిష్టమైన కళాకృతులు, చరిత్ర మరియు ఇతివృత్తాలకు ప్రసిద్ధి చెందాయి. ఈ కట్టడ నిర్మాణం ఒడిషా శైలి వాస్తుశిల్పం మరియు కళింగ వాస్తుశిల్పంను పోలి ఉంది. 1984లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది. ఇది హిందువులకు ప్రధాన తీర్థయాత్ర స్థలంగా మిగిలి, భారతీయ సాంస్కృతిక వారసత్వానికి దాని ప్రాముఖ్యతను సూచించడానికి కోణార్క్ సూర్య దేవాలయం 10 రూపాయల భారత కరెన్సీ నోటు వెనుక వైపున చిత్రీకరించబడింది. కోణార్క్ సూర్య దేవాలయం తూర్పు గంగా రాజు నరసింఘ దేవ %×% పాలనలో సూర్య భగవానుడికి అంకితం చేయబడిన ఒక భారీ అలంకరించబడిన రథం రూపంలో రాతితో నిర్మించబడింది . హిందూ వేద ప్రతిమ శాస్త్రంలో సూర్యుడిని తూర్పున ఉదయిస్తున్నట్లు మరియు ఏడు గుర్రాలు గీసిన రథంలో ఆకాశంలో వేగంగా ప్రయాణిస్తున్నట్లు చిత్రీకరించారు. సాధారణంగా తన రెండు చేతుల్లో తామర పువ్వును పట్టుకుని, రథసారథి అరుణుడు నడిపే రథాన్ని నడుపుతున్న ప్రకాశవంతమైన వ్యక్తిగా వర్ణించబడ్డాడు. ఏడు గుర్రాలకు సంస్కృత ఛందస్సు యొక్క ఏడు మీటర్ల పేరు పెట్టారు.గాయత్రి, బృహతి, ఉష్ణిహ్, జగతి, త్రిష్టుబ్, అనుష్టుబ్ మరియు పంక్తి. సాధారణంగా సూర్యుని పక్కన కనిపించే ఇద్దరు స్త్రీలు ఉష మరియు ప్రత్యూష అనే ఉష దేవతలను సూచిస్తారు. దేవతలు బాణాలు వేస్తున్నట్లు చూపబడింది, ఇది చీకటిని సవాలు చేయడంలో వారి చొరవకు చిహ్నం. రథం యొక్క పన్నెండు జతల చక్రాలు హిందూ క్యాలెండర్ యొక్క 12 నెలలకు అనుగుణంగా ఉంటాయి, ప్రతి నెల రెండు చక్రాలుగా (శుక్ల మరియు కృష్ణ) జతచేయబడుతుంది. కోణార్క్ ఆలయంలో ఉన్న చక్రం మరెన్నో విశిష్టతలను కలిగి ఉంది. ఇది దాదాపు 12 అడుగుల వ్యాసం కలిగిన 24 విశాలంగా చెక్కబడిన రాతి చక్రాలను కలిగి ఉండి ఏడు గుర్రాల ద్వారా లాగబడుతున్నట్లు ఉంది. తెల్లవారుజాములో ఈ నిర్మాణాన్ని లోతట్టు ప్రాంతాల నుండి చూసినప్పుడు, రథం ఆకారపు ఆలయం సూర్యుడిని మోస్తున్న నీలి సముద్రం యొక్క లోతుల నుండి ఉద్భవించినట్లు కనిపిస్తోంది. ఆలయ గోడలపై చెక్కబడిన రాతి చక్రం ను చూస్తే,ఈ ఆలయం 24 చక్రాలతో కూడిన రథంలా రూపొందించబడింది. ప్రతి చక్రం 9 అడుగుల 9 అంగుళాల వ్యాసం కలిగి, 8 చువ్వలతో ఉంటుంది. వాటి ఎత్తు కంటే రెండు రెట్లు వెడల్పుతో, జగమోహన గోడలు 100 అడుగుల పొడవు ఉన్నాయి. ఇవి క్రమంగా తగ్గిపోయి దిగువ నమూనాలను పునరావృతం చేస్తాయి. ఈ టెర్రస్‌లలో ప్రతిదానిపై సంగీతకారుల విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన ఆలయం యొక్క గర్భగుడి ఇప్పుడు పైకప్పు లేకుండా మరియు చాలా అసలు భాగాలు లేకుండా ఉంది. భారత పురావస్తు సర్వే సంస్థ నిర్వహిస్తున్న కోణార్క్ పురావస్తు మ్యూజియంలో పడిపోయిన శిల్పాలను,అప్పటి అద్భుత కలానైపుణ్యాల్ని చూడవచ్చు. ఆలయం యొక్క పడిపోయిన పైభాగం అనేక శాసనాలతో నిండి ఉందని నమ్ముతారు. 1984లో యునెస్కో ఈ ఆలయానికి ప్రపంచ వారసత్వ ప్రదేశం హోదానుకల్పించగా భారత ప్రభుత్వం 10 రూపాయల నోటుకు ఈ చక్రం వెనుక వైపున చిత్రీకరించబడింది. రోజు మన చేతుల్లో నుండి వెళుతున్న ఈ నోటు పై ఉన్న కోణార్క్ చక్రం ను మరొక్కసారి చూస్తారుకదు. చూడండి..చెప్పండి. ప్రాధాన్యతను గుర్తించండి. మన వారసత్వ సంపదని కాపాడండి.

గడప రఘుపతిరావు PSHM9963499282 raghupatiraog@gmail.com

# ఘనంగా పెద్ద దర్గా ఉత్సవాలు ప్రారంభం

వైయస్సార్ కడప జిల్లా, నవంబర్ 5(భారత శక్తి): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

రాత్రి 9 గంటలకు గంధ మహోత్సవం జరుగును. అనంతరం రాత్రి 10 గంటలకు గొప్ప ఖవాలీ కార్యక్రమం జరుగును. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల వారు అన్ని ఏర్పాట్లు చేశారు ఇప్పటికే ఉరుసుకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి.

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి దర్గాను సందర్శించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో నగరమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. వచ్చే భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన వసతి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది.



# టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ కానుక

కరీంనగర్, నవంబర్ 05 (భారత శక్తి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో



1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోదీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యాసంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

## జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో
# యువకుడిపై కత్తితో దాడి

జీడిమెట్ల: హైదరాబాద్ నగరంలోని జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగానే ఓ యువకుడిపై హత్యాయత్నం జరిగింది. రోషన్ అనే యువకుడిపై బాల్ రెడ్డి అనే రౌడీషీటర్, మరో వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే ఈ హత్యాయత్నం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.



# కాంగ్రెస్ అంటేనే కరెంట్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంట్ అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ సంపన్న పాలనను అందిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పరిగి లో 220 కెవి సబ్ స్టేషన్ ను బుధవారం ప్రారంభించి, నూతనంగా 9 సబ్ స్టేషన్ల నిర్మించేందుకు శిలాఫలకాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం విద్యుత్ ఎమర్జెన్సీ వాహనాలు, 98 ట్రాన్స్ ఫార్మర్లను వివిధ సబ్ స్టేషన్లు పంపిణీ చేశారు. అనంతరం పరిధిలోని ఏబిఎస్ ప్లాజాలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలు ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి చూపిస్తున్న జనాదరణను చూసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని ప్రజలను మభ్య పెట్టారు. బీఆర్ఎస్ ఇతర పార్టీల మాటలను తిప్పి కొట్టి ఓటర్లు కాంగ్రెస్ చేతికి పట్టం కట్టి పవర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి మేమంతా అమలు చేస్తూ సంపన్న పాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ, గృహ జ్యోతి పథకం కింద అర్హులైన పేదలందరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తూ పేదల ఇళ్లలో కాంగ్రెస్ వెలుగు నింపుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53



లక్షల ఉచిత కరెంట్ అందజేస్తున్నామన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 1,40,193 ఇళ్లకు ఉచిత కరెంటు ఇస్తూ 56 శాతం పేద ప్రజల ఇళ్లలో గృహ జ్యోతి కాంగ్రెస్ పార్టీ వెలుగునిస్తోందన్నారు. పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా 70377 ఇళ్లకు ఉచిత కరెంటు అందజేస్తుందన్నారు. అంతేకాకుండా 27,970 వ్యవసాయ పంపు సెట్లు రైతులకు ఏళ్ల తరబడిగా కాంగ్రెస్ ఉచిత కరెంటు ఇస్తుందని సగర్వంగా తెలియజేస్తున్నామన్నారు. పదేళ్లుగా టిఆర్ఎస్ పార్టీ అధికారం చలాయించి దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, బంగారు తెలంగాణ చేస్తామని, ఇలా అబద్ధపు హామీలు ఇచ్చి కుటుంబ పాలన కొనసాగించగా మీరు ఓటుతో ఓడించి గుణపాఠం చెప్పిన విషయం తెలిసిందేనన్నారు. ఇలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత విద్యుత్ అందజేస్తూ ప్రతినెల 2830 కోట్లు ప్రతినెల ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేసి ఫోటోలు దిగి పబ్బం గడిపిందని తప్పు పట్టారు. వికారాబాద్ జిల్లాతో పాటు పరిగి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పట్టుబట్టి మరి 400 కె విద్యుత్ సబ్ స్టేషన్ ఫైల్ పై సంతకం చేయించి మంజూరి చేయించుకున్నారన్నారు. అంతేకాకుండా హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర బార్డర్ వరకు పరిగి నియోజకవర్గం మీదుగా నాలుగు లైన్ల రహదారి కోసం ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేసి పదేళ్ల క్రితం మంజూరు చేయించగా టిఆర్ఎస్ పార్టీ అడ్డుకుందన్నారు. మొన్నటికి మొన్న ఆర్టీసీ బస్సు కంకర టిప్పర్ ఢీకొని 20 మంది వరకు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వద్ద ఒక్క రూపాయి తీసుకోకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు నిలయమైన ఈ హైవే రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో మేమంతా పనిచేస్తూ శరవేగంగా పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. కొన్నేళ్ల నుంచి వికారాబాద్ జిల్లాకు సాగునీరు తీసుకురావాలన్న సంకల్పమే ఎందుకు సాగుతున్నామన్నారు.

## 'మా డిమాండ్లు పరిష్కరించే వరకు
# కళాశాలల బంద్ కొనసాగిస్తాం'



హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని తెలంగాణ ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. "జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంత వేధిస్తున్నా భరించాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోంది. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తాం"

# ప్రతి హామీ నెరవేర్చుతాం.. ఆందోళన వద్దు : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతామని, ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావొద్దని ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ,అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఎల్లారెడ్డి గూడ, కమలాపురి కాలనీ, ఇమాంగూడ, జయప్రకాశ్ నగర్, తవక్కల్ నగర్, అలీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటికి తిరిగి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనలో



నిరుద్యోగులను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఈ ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మా అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.



# శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

అమ్రాబాద్, హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఓ తెలంగాణ ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న బస్సు అమ్రాబాద్ మండలంలోని అక్కమహాదేవి గుహలకు వెళ్లే మార్గం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయమైన ప్రదేశంలో బస్సు కూరుకుపోయి రోడ్డుకు అడ్డంగా తిరిగింది. అయితే అందులోని ప్రయాణికులకు ఏ ఇబ్బంది కలగలేదు. రోడ్డుకు అడ్డంగా బస్సు ఉండిపోవడంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది. సుమారు గంట సేపు వాహనాలు నిలిచిపోయాయి. ఈగలపెంట ఎస్సై జయన్న, పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రయాణికుల సహాయంతో బస్సును రోడ్డుపైకి ఎక్కించారు.

# ఎవరి అనుమతితో నాడు మిమ్మల్ని అరెస్టు చేశారు?..
# సీఎం వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్

హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఆధారాలు ఉన్నాక గవర్నర్ అనుమతి పంచాయితీ ఎందుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యేను అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది? ఈ దేశం, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే అరెస్టు కాలేదా? గత బీఆర్ఎస్ పాలనలో మిమ్మల్ని రెండు సార్లు అరెస్టు చేశారు. నాడు కేసీఆర్ ఎవరి అనుమతి తీసుకుని అరెస్టు చేశారని సీఎంను ప్రశ్నించారు. కేటీఆర్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి తీరు ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉందని విమర్శించారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి కోరి 2 నెలలైనా స్పందన లేదని నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్టు చేయవద్దని ఏఐసీసీ పెద్దలు చేసిన సూచన మేరకే వారిని అరెస్టు చేయకుండా అబద్ధాలతో టైమ్ పాస్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్‌ను ముందు రిమాండ్ చేయాలని ఆ తర్వాత కోర్టులో చూసుకుంటాయన్నారు.

*** 50 సార్లు ఢిల్లీ వెళ్లి వచ్చి ఒక్కసారైనా కలిశావా?:**



కేసీఆర్ కుటుంబం అవినీతిని కక్కిస్తామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన 23 నెలల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని ప్రశ్నిస్తున్నారని రఘునందన్ రావు నిలదీశారు. ఎన్డీఎస్ఏ, పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హడావుడిగా అసెంబ్లీలో పెట్టి ఈ కేసును సీబీఐకి పంపితే దీనిపై కేసీఆర్, హరీశ్ రావు, మాజీ సీఎస్ ఎస్.కే జోష్, స్మితా సబర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారని దాంతో వీరందరిపై సీబీఐ విచారణ ఆపాలని హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. మరో రెండు వారాల్లో ఏజీతో కౌంటర్ వేయాలని చెబితే ఇప్పటి వరకు కౌంటర్ వేయించలేదన్నారు. ఏసీబీ కేసులో అరెస్టు చేయించడం చేతకావడం లేదన్నారు. అరెస్టులు చేస్తే ప్రజలు బీఆర్ఎస్‌పై సింపతి చూపుతారేమోనన్న భయంతో అరెస్టు చేయకుండా బీజేపీని ఎందుకు విమర్శిస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబం అవినీతిపై ప్రధానికో, కేంద్ర హోంశాఖ మంత్రికో ఫిర్యాదు చేశారా అని మండిపడ్డారు.

***అజారుద్దీన్ కు ఏ కోటాలో మంత్రి పదవి ఇచ్చారు?:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేవంత్ రెడ్డి మెడమీద కత్తిలా వేలాడుతోందని అందుకే ఆ భయంతోనే ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెడుతోందని, జై పాలస్తీనా అన్నవారిని తమ వెంట తిప్పుకుంటోందన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి బీసీ కోటాలో ఇచ్చారా లేక మైనార్టీ కోటాలో ఇచ్చారా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు హడావుడిగా మంత్రి పదవి ఇప్పించుకున్న రేవంత్ రెడ్డికి నిజంగా బీసీకి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ఉంటే మిగతా ఇద్దరు బీసీలకు మంత్రులుగా అవకాశం ఇవ్వాల్సి ఉండేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వీణావాణీల బంధం అన్నారు. నోరులేని కిషన్ రెడ్డిపై రోజు తిట్టడం రేవంత్ రెడ్డి స్థాయికి తగదన్నారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకోబోమన్నారు.

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం..
## నలుగురు తెలంగాణవాసుల మృతి

మానూర్, , నవంబర్ 05 (భారత శక్తి): : కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణవాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు



(40)గా గుర్తించారు. వీరంతా గణగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

# విరాట్ కోహ్లీ 37వ పుట్టినరోజు... శుభాకాంక్షల వెల్లువ

ఢిల్లీ, నవంబర్ 05 (భారత శక్తి): భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లీ బుధవారం 37వ పుట్టినరోజు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా అతడికి అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. 50 ఓవర్ల ఫార్మాట్‌పై దృష్టి పెట్టడానికి టెస్ట్‌లు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మినహా దాదాపు ప్రతి ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకున్నాడు. మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్, స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తదితరులు కోహ్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. "ఒకసారి రాజు, ఎల్లప్పుడూ రాజు. పుట్టినరోజు శుభాకాంక్షలు కోహ్లీ" అంటూ యువరాజ్ సింగ్ శుభాకాంక్షలు తెలియజేశాడు. రాబోయే సంవత్సరం మీకు మరింత గొప్పగా ఉండాలని కోరుకుంటున్నానని, ఆ దేవుడు ఆశీర్వదించాలని పేర్కొన్నాడు. రాబోయే తరాలకు మీరు స్ఫూర్తిని స్తూనే ఉంటారని, ఆ దేవుడి ఆశీర్వాదం మీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు అని యుజ్వేంద్ర చాహల్ 'ఎక్స్' వేదికగా తెలియజేశాడు. కింగ్ కోహ్లీకి 37 ఏళ్లు నిండాయని, భారత క్రికెట్‌లో లెజెండ్ అని సురేశ్ రైనా పేర్కొన్నాడు. కోహ్లీ మరిన్ని రికార్డులు, విజయాలు సాధించాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. ప్రపంచ క్రికెట్‌లో అతి పెద్ద ఛేజ్ మాస్టర్ కోహ్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు, నిజమైన భారతీయ హీరో అంటూ మహమ్మద్ కైఫ్ ట్వీట్ చేశాడు. బౌలర్లకు దడ పుట్టించే చిరునామా, అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కోహ్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు అని సెహ్వాగ్ ట్వీట్ చేశాడు. నిత్య నూతనంగా, స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నానంటూ కుల్దీప్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశాడు. కోహ్లీ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోరు 254 నాటౌట్. ఈ ఫార్మాట్‌లో టీమిండియా తరపున అత్యధిక పరుగులు చేసిన వారిలో కోహ్లీ నాలుగోవాడు. వన్డే క్రికెట్ చరిత్రలో 8,000, 9,000, 10,000, 11,000, 12,000, 13,000, 14,000 పరుగుల మైలురాళ్లను అత్యంత వేగంగా చేరుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. కోహ్లీ టీ20లలో టీమిండియా తరపున అత్యంత నిలకడగా రాణించిన బ్యాట్స్‌మెన్‌లో ఒకడు. 125 మ్యాచ్‌ల్లో 48.69 సగటుతో 4,188 పరుగులు, 117 ఇన్నింగ్స్‌లలో ఒక సెంచరీ, 38 అర్ధ సెంచరీలు సహా 137 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. ప్రస్తుతం ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన వారిలో అతను మూడో స్థానంలో ఉన్నాడు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది.. ఈ విషయాన్ని కవిత చెప్పారు

హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈకార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.



## పేదలకు ఖరీదుగా మారిన వైద్యం

* **పేదలకు ఖరీదుగా మారిన వైద్యం: మధుయాష్కి గౌడ్**
* **జీవీకే బంజారాస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్..**

ఎల్బీనగర్, నవంబర్ 05 (భారత శక్తి): నేటి కాలంలో వైద్యం ఎంతో ఖరీదుగా మారిందని, వైద్యం కోసమే పేదలు అత్యధికంగా ఖర్చులు పెడుతూ అప్పుల పాలవుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఎల్బీనగర్ లోని కామినేని సిరీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీకే బంజారాస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మధు యాష్కి గౌడ్ బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ ఆసుపత్రులు లాభాపేక్షనే లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నాయని, కరోనా సమయంలో తరాలకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. సాధారణ చార్జీలతో వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రిని ఏర్పాటు చేసిన రాములు నాయక్ ని అభినందించారు. పేద వర్గాలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేవలం రిజర్వేషన్లు మాత్రమే కాకుండా జనాభాకు తగ్గట్టుగా దేశ వనరుల్లో వాటా కావాలన్నదే రాహుల్ గాంధీ ఆకాంక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు అన్యాయానికి గురయ్యారని విమర్శించారు. పేద వర్గాల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగించాడని..గోండులకు లంబాడీలకు మధ్య కేసీఆర్ చిచ్చుపెట్టాడని ఆరోపించారు. రాముల నాయక్ మరికొన్ని ఆస్పత్రుల సేవలు ఏర్పాటు చేసి పేదవారికి వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం నుంచి కూడా వారికి సహాయ సహకారాలు అందించేందుకు తామంతా కృషి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రముఖ రచయిత, అంబేద్కర్ వాది జేబి రాజు కూడా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, దాము మహేందర్ యాదవ్, కొండోజు శ్రీనివాస్, సెలెటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## ఢిల్లీ వాయు కాలుష్యం... భారత్‌కు సహాయం చేసేందుకు సిద్ధమన్న చైనా

ఢిల్లీ, నవంబర్ 05 (భారత శక్తి): ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయిన నేపథ్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా ప్రకటించింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాలు తీవ్రమైన వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) గణాంకాల ప్రకారం చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400 మార్కును దాటింది. గాలి నాణ్యతను మెరుగుపరచడంలో చైనా గణనీయమైన విజయాలు సాధించిందని, ఈ విషయంలో భారత్‌కు సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భారత్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యూజింగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు తమ దేశం కూడా తీవ్రమైన పొగమంచుతో ఇబ్బంది పడిందని, అలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారితో తమ అనుభవాలను పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని యూజింగ్ పేర్కొన్నారు. భారత్ త్వరలోనే ఈ పరిస్థితి నుంచి బయటపడుతుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. గతంలో పొగమంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న చైనా, గాలి నాణ్యతను మెరుగుపరుచుకోవడంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఒకప్పుడు బీజింగ్‌తో పాటు పలు చైనా నగరాలు, పారిశ్రామిక కేంద్రాల్లో కాలుష్యం తీవ్రంగా ఉండేది. దీనిని గుర్తించినా చైనా ప్రభుత్వం కఠినమైన నియంత్రణ చర్యలు చేపట్టింది. గాలి నాణ్యత ప్రమాణాలను నిర్దేశించి వాటిని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధించడంతో పాటు శిక్షలు కూడా అమలు చేసింది. ఫలితంగా గాలి నాణ్యత గణనీయంగా మెరుగుపడింది. కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో చైనా వేగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లింది. విద్యుత్ వాహనాలు, పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిపై భారీగా పెట్టుబడులు పెట్టింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో కాలుష్య కారక కర్మాగారాలను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు కొన్ని కర్మాగారాలను పట్టణాలు, నగరాలకు దూరంగా తరలించింది. ఈ చర్యల ద్వారా పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుపడింది. ఢిల్లీతో సహా భారత్‌లోని నగరాల్లో కూడా చైనా తరహా కఠిన చర్యలు తీసుకుంటే పరిస్థితి మెరుగుపడుతుందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## అంతరిక్షంలో ఏఐ డేటా సెంటర్లు.. గూగుల్ సంచలన ప్రకటన!

ఢిల్లీ, నవంబర్ 05 (భారత శక్తి): టెక్నాలజీ దిగ్గజం గూగుల్ మరో భారీ ప్రయోగానికి తెరతీసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోసం ఏకంగా అంతరిక్షంలోనే డేటా సెంటర్లను నిర్మించేందుకు పరిశోధనలు ప్రారంభించినట్లు సంచలన ప్రకటన చేసింది. 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్' పేరుతో ఈ 'మూన్‌షాట్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించడంలో ఈ ప్రాజెక్ట్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనుందని కంపెనీ భావిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా, గూగుల్ తన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్స్ (టీపీయూ)లను అంతరిక్షంలోకి పంపనుంది. సౌరశక్తితో పనిచేసే చిన్నపాటి ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఏఐ డేటా సెంటర్లను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉపగ్రహాలను ఒకదానికొకటి ఫ్రీ స్పేస్ ఆప్టికల్ లింక్స్ ద్వారా అనుసంధానిస్తారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ అంతరిక్షంలో భారీ డేటా సెంటర్లు రానున్నాయని అంచనా వేసిన కొన్ని వారాలకే గూగుల్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ సందర్భంగా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. "మా టీపీయూలు అంతరిక్షంలోకి వెళ్తున్నాయి. క్వాంటం కంప్యూటింగ్, అటానమస్ డ్రైవింగ్ లాంటి మా మూన్‌షాట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో 'ప్రాజెక్ట్ సన్‌క్యాచర్'ను ప్రారంభించాం. సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అంతరిక్షంలో ఏఐ వ్యవస్థలను ఎలా నిర్మించవచ్చో అన్వేషిస్తున్నాం" అని తెలిపారు. 2027 ప్రారంభం నాటికి ప్లానెట్ సంస్థ భాగస్వామ్యంతో రెండు ప్రయోగాత్మక ఉపగ్రహాలను ప్రయోగించడమే తమ తదుపరి లక్ష్యమని ఆయన వివరించారు.

**అంతరిక్షంలోనే ఎందుకు?**

ఏఐ అల్గారిథమ్‌లకు అపారమైన విద్యుత్ శక్తి అవసరం. భూమిపై ఈ విద్యుత్ అవసరాలు పర్యావరణంపై భారం మోపుతున్నాయి. దీనికి పరిష్కారంగా గూగుల్ అంతరిక్షాన్ని ఎంచుకుంది. భూమి మీద కంటే అంతరిక్షంలోని సరైన కక్ష్యలో ఉండే సోలార్ ప్యానెల్ 8 రెట్లు ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తుంది. దాదాపు నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్యాటరీల అవసరం కూడా తగ్గుతుంది. భూమిపై వనరుల వినియోగాన్ని తగ్గించి, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాలంటే అంతరిక్షమే సరైన ప్రదేశమని గూగుల్ తన ప్రకటనలో పేర్కొంది. అయితే, ఈ ప్రాజెక్టులో రేడియేషన్, థర్మల్ మేనేజ్‌మెంట్, సిస్టమ్ విశ్వసనీయత వంటి అనేక సాంకేతిక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే తమ ట్రిలియంజనరేషన్ టీపీయూలు భూమికి సమీప కక్ష్యలోని రేడియేషన్‌ను తట్టుకోగలవని ప్రయోగాల్లో తేలినట్లు గూగుల్ తెలిపింది. ఈ సవాళ్లను అధిగమించి, భవిష్యత్తులో అంతరిక్ష ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించే దిశగా గూగుల్ తన పరిశోధనలను ముమ్మరం చేస్తోంది.

## తెలంగాణ సరిహద్దు సమీపంలో కాల్పుల మోత... ముగ్గురు మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్, నవంబర్ 05 (భారత శక్తి): ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. తెలంగాణ సరిహద్దుకు సమీపంలోని తార్లగూడ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే... అన్నారం, మరిమల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) బృందాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను, కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే, దీనిపై అధికారికంగా పూర్తి ప్రకటన వెలువడాల్సి ఉంది. బుధవారం సాయంత్రం నాటికి కూడా ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని అధికారులు వెల్లడించారు. "బీజాపూర్ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది, పరిస్థితి సాధారణంగానే ఉంది. ఆపరేషన్‌కు సంబంధించిన కీలక వివరాలను తగిన సమయంలో అందిస్తాం" అని మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనపై స్పందిస్తూ, హతమైన మావోయిస్టులు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పనిచేస్తున్న స్థానిక కమిటీలకు చెందినవారై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

**ముమ్మరంగా కూంబింగ్**

2026 మార్చి నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవలే ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్లను తీవ్రతరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1,785 మందిని అరెస్ట్ చేశారు. వివిధ ఆపరేషన్లలో 477 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకవైపు సైనిక చర్యలు కొనసాగిస్తూనే, మరోవైపు 'ఆత్మసమర్పణ్ ఏవం పునర్వాస్ నీతి 2025', 'నియాద్ నెల్ల నార్ యోజన' వంటి పథకాల ద్వారా లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తూ ప్రభుత్వం ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది.

## రేవంత్ రెడ్డికి మేమెందుకు భయపడతాం!: కేటీఆర్


హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఎందుకు భయపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నది 3 ఫీట్లే అని, కానీ 30 ఫీట్లు ఉన్నట్లుగా డైలాగులు కొడతాడని విమర్శించారు. ఆయన ఏదో పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తనను తాను అంతకంటే ఎక్కువగా ఊహించుకోవద్దని సూచించారు. తమపై పెట్టే ఉత్తి కేసులు నిలబడవని అన్నారు.

* **ఎన్నికలకు ఇక్కడి నుంచే డబ్బులు వెళుతున్నాయి**

కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో పోటీ చేసే అన్ని ఎన్నికలకు డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా అంగీకరించారని తెలిపారు. ఈ మేరకు ఆయన సాక్షి టీవీ ఛానల్ ముఖాముఖిలో మాట్లాడుతూ, ఇంత జరుగుతుంటే అమిత్ షా ఏం చేస్తున్నారని నిలదీశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శించారు. రైతు బంధు, పెన్షన్ పెంపుకు, తులం బంగారం ఇవ్వడానికి డబ్బులు లేవని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, కానీ ఢిల్లీకి మాత్రం వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నారని ఆరోపించారు.

# ఆనాధలు, పసిపిల్లల ప్రాణాలతో వికృత ఆట..

**హైదరాబాద్ నగరంలో ఐటీ, విద్య, వైద్యం, వినోదం, వాణిజ్యం అన్ని రంగాల్లో వేగంగా ఎదుగుతోంది.. కానీ ఈ మహానగరం మరో భయానక వాస్తవాన్ని తన కడుపులో దాచుకుంటోంది. మూగగా కన్నీరు కారుస్తోంది.. ఏదిక్కూ లేని అనాధల జీవితాలకు నిలయమైపోతోంది.. నగరంలోని వీధులు, ట్రాఫిక్ సిగ్నల్స్, దేవాలయాల చుట్టుపక్కల, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు భిక్షాటనకు వేదికలుగా మారిపోయాయి.. ఈ భిక్షగాళ్లలో పెద్దలతో పాటు చిన్నారులు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఎక్కువగా కనిపిస్తున్నారు. కానీ వీరందరూ స్వచ్ఛందంగా భిక్షాటనకు దిగుతున్నారా..? లేక ఎవరో నిర్వహించే "బెగ్గింగ్ మాఫియా" చేతుల్లో బలైపోతున్నారా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు మరింత ముదురుతున్నాయి. అమాయకులైన దిక్కులేని వారి రక్తాన్ని పీలుస్తూ కోట్ల రూపాయలు వెనుకేస్తున్న ఈ మాఫియాను అరికట్టడం సాధ్యం కావడం లేదా..? లేక మాకూ డబ్బులు వస్తున్నాయి కదా..? అని ప్రభుత్వ పెద్దలు, రక్షణ శాఖలు నిమ్మకుండిపోతున్నాయా..? పలు దేశాల్లో అడుక్కోవడం నిషేధించారు.. కానీ మనదేశంలో రోజు రోజుకూ ఈ దారుణ పరిస్థితి వేళ్ళూనుకునిపోతోంది.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు భిక్షాటన నిర్మూలనకు నాడు కట్టినా ఈ మాఫియా చేతిలో చిక్కుకుని విల విల లాడిపోతున్నాయి.. అనాధలైన పిల్లలను సేకరించడం వారిని వికలాంగులుగా మార్చివేయడం రోడ్లమీదకు వదిలేయడం జరుగుతోంది.. ఇటీవల మరో కొత్త తరహా పద్ధతిని ఎంచుకుంటున్నారు ముష్కరులు.. ఏదోఒక సంస్థను స్థాపించి, దానికి స్వచ్ఛంద సంస్థగా కలరింగ్ ఇస్తూ.. అందమైన అమ్మాయిలకు డబ్బాలు అప్పజెప్పతూ విరాళాలు అంటూ వీధుల్లోకి పంపిస్తున్నారు.. పొద్దుటే ఇలాంటి అమ్మాయిలను కార్లలో తీసుకుని వచ్చి బయట దింపడం, సాయంత్రం కాగానే తీసుకెళ్లడం జరుగుతోంది.. ఇలాంటి దారుణ వ్యవహారాలకు చెక్ పెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..**






**(స్పెషల్ కరస్పాండెంట్)**
**హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి) :**

అసలు నగర వ్యాప్తంగా బెగ్గింగ్ మాఫియా ఎలా పనిచేస్తోంది? పోలీసుల విచారణలు, సామాజిక సంస్థల అధ్యయనాల ప్రకారం, ఈ భిక్షాటన వ్యవస్థ ఒక సుస్థిరమైన మాఫియా చేత నడపబడుతోంది. వీరు పేద ప్రాంతాల నుండి, గ్రామీణ ప్రాంతాల నుండి లేదా రైల్వే స్టేషన్లలో విడిపోయిన చిన్నారులను లక్ష్యంగా చేసుకుంటారు. చిన్నారులను ఆకర్షణీయమైన మాటలతో లేదా మాయచేసి పట్టుకెళ్తారు.

కొంతమందిని బలవంతంగా నగరానికి తీసుకువచ్చి, రోజుకు ఒక నిర్దిష్ట మొత్తంలో డబ్బు సంపాదించాలని బలవంతం చేస్తారు. డబ్బు తక్కువైతే శారీరక హింస కూడా జరుగుతుంది. కొంతమందిని వికలాంగులుగా మార్చడం, మత్తు పదార్థాలకు బానిసలుగా చేయడం వంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

**చిన్నారులు ప్రధాన బలిపశువులు :**

హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో, పంజాగుట్ట, అమీర్‌పేట్, బంజారాహిల్స్, చార్‌మినార్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాల్లో, సిగ్నల్స్ వద్ద చిన్నపిల్లలు కారు అద్దాలు తుడుస్తూ, పూలు అమ్ముతూ లేదా నేరుగా భిక్షాటన చేస్తూ కనిపిస్తారు. వీరిలో ఎక్కువమంది వెనుక మాఫియా నియంత్రణ ఉందని బాలసంక్షేమ విభాగం గుర్తించింది. ఒక మాఫియా గ్రూప్ సగటున 40-50 మంది భిక్షగాళ్లను నియంత్రిస్తుందని తెలుస్తోంది.. వారినుంచి రోజూ 300-500 రూపాయల వసూళ్లు చేస్తారు. ఈ డబ్బు మొత్తం పైస్థాయి "కమాండర్‌లకు" వెళ్తుంది.

**వెనుక ఉన్న పెద్ద తలకాయలు :**

ఇలాంటి మాఫియాల వెనుక ఉండేవారు చాలామంది "గోస్ట్ ఆర్గనైజర్స్".. అంటే బయటికి చారిటబుల్ ట్రస్టులు, అనాధాశ్రమాల పేరుతో పనిచేస్తూ, లోపల మాఫియా కార్యకలాపాలు నడిపించే వ్యక్తులు.. అలాగే కొందరు రాజకీయంగా ప్రభావం కలిగిన వ్యక్తుల



- హైదరాబాద్‌లో విస్తరిస్తున్న భిక్షాటన మాఫియా..
- ఏదిక్కు లేనివారు, అనాథలైన పసిపిల్లలు వీరికి పెట్టుబడి..
- ఈ మాఫియా వెనుక పెద్ద తలలు పనిచేస్తున్నాయా..?
- ప్రభుత్వానికి, పోలీసులకు సవాల్ విసురుతున్న మాఫియా..
- అన్ని రంగాల్లో ఎదుగుతున్న హైదరాబాద్ గుండెల్లో భయానక వాస్తవం..
- కోట్లరూపాయలు కొల్లగొడుతున్న దుర్మార్గులు..
- మాఫియా పనిచేస్తున్న విధానం చూస్తే మతిపోతుంది..
- వీళ్ళ నెట్వర్క్ విస్తరించిన విధానం ఒళ్లుగగుర్పొడుస్తుంది..
- పసిపిల్లల అవయవాలు తొలగించి రోడ్లమీదకు వదులుతారు..
- భిక్షాటన చేసేవారికి కనీసం ఒక్కపూట కూడా తిండి పెట్టరు..
- ప్రతిరోజూ 5 వందలు సంపాదించకపోతే నరకం చూపిస్తారు..
- ఈ వ్యవహారంలో ఎంతోమందికి లంచాలు ముడుతున్నట్టు భోగట్టా..
- బెగ్గింగ్ మాఫియాపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న స్పెషల్ స్టోరీ..

సాయంతో ఈ నెట్‌వర్క్ కొనసాగుతుందని అనుమానాలు ఉన్నాయి. పోలీసులు కొందరిని అరెస్టు చేసినా, ప్రధాన సూత్రధారులు మాత్రం ఇంకా పట్టుబడలేదని తెలుస్తోంది.

**ప్రభుత్వం, పోలీసుల చర్యలు :**

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే "భిక్షాటన నిషేధ





చట్టం అంటే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్ " కింద అనేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, ప్రధాన కూడళ్లలో డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. రక్షిత గృహాలు అంటే రీహాబిలేషన్ హోమ్స్ కూడా ఏర్పాటు చేశారు.. వీటిలో పిల్లలు, మహిళలకు ఆహారం, విద్య, కౌన్సెలింగ్ అందిస్తున్నారు. అయినప్పటికీ, మాఫియా బలగాలు మళ్లీ కొత్త ప్రాంతాల్లో తలదాచుకుంటున్నాయి. సమయం చూసి విజృంభిస్తున్నాయి..

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ చెబుతున్న ప్రకారం, "భిక్షగాళ్ల వెనుక ఉన్న మాఫియాను మూలాలతో సహా అంతమొందించాలంటే ప్రజల సహకారం అవసరం. ఎవరికైనా చిన్నారులపై అనుమానాస్పద చర్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని విజ్ఞప్తి చేస్తున్నారు.

**సమాజం పాత్ర కూడా ఎంతో కీలకం :**

ప్రమాదకర విషయం ఏమిటంటే.. చాలా మంది పౌరులు దయతో భిక్షగాళ్లకు డబ్బు ఇస్తారు, కానీ అది నేరుగా మాఫియా జేబుల్లోకి వెళ్తుంది. అందువల్ల సామాజిక సంస్థలు ప్రజలకు ఇలా సూచిస్తున్నాయి: డబ్బు ఇవ్వడం బదులు ఆహారం ఇవ్వండి. చిన్నపిల్లలు వీధిలో భిక్షాటన చేస్తూ కనిపిస్తే 1098 అనే చైల్డ్ లైన్‌కు ఫిర్యాదు చేయండి. ప్రభుత్వ పునరావాస కేంద్రాల గురించి అవగాహన కల్పించండి. హైదరాబాద్ వీధులపై కనిపించే ప్రతి చిన్నారి వెనుక ఒక కథ ఉంది.. కొన్నింటి వెనుక మానవ ద్రోహం, మాఫియా లాభం దాగి ఉంది. ఈ దారుణ వ్యవస్థను మూలంతో నశింపజేయాలంటే ప్రభుత్వం, పోలీసులు, సామాజిక సంస్థలు, పౌరులు.. అందరూ కలిసే పోరాడాలి. నగరం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మనిషి మనసు, మానవత్వం కోల్పోకూడదు.

పలకా బలపం పట్టుకుని చదువు నేర్చుకోవాల్సిన పసి చేతులు ఆర్తిగా బిక్షాటన చేస్తుంటే మనసు మూగగా రోదిస్తుంది.. వృద్ధులు, వికలాంగులు అమ్మా అని ఆడుకుంటుంటే హృదయం ద్రవిస్తుంది.. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావడం మనవల్ల కాదా..? ఖచ్చితంగా అవుతుంది.. ఇన్ని కోట్లమంది జనాభాలో ఒక్కొక్కరు ఒక్క రూపాయి చొప్పున పోగేసి ప్రతి పట్టణంలో ఒక పునరావాస కేంద్రం నిర్మించగలిగితే ఆ కేంద్రం ఇలాంటి వారందరికీ రక్షణ కల్పించగలదు.. ఆసరాగా మారగలదు.. ప్రభుత్వాలను పక్కన బెట్టి ప్రతి ఒక్కరం ఈ దిశగా ఆలోచిద్దాం.. బెగ్గింగ్ మాఫియాకు చెక్ పెడదాం.. మన దేశ భవిష్యత్తును నిర్మించుకుందాం.. రండి మాతో చేతులు కలపండి.. " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " తలపెట్టిన ఈ మహా యజ్ఞంలో మీరూ భాగస్వాములు అవ్వండి..

## న్యూయార్క్ సిటీ మేయర్ గా
# జోహ్రాన్ మమ్దానీ గెలుపు




న్యూయార్క్, హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): భారతీయ మూలాలున్న వ్యక్తి, న్యూయార్క్ నగరంలో నివసిస్తున్న ప్రముఖ భారతీయ సినిమా నిర్మాత, డైరెక్టర్ మీరా నాయర్, ప్రముఖ విద్యావేత్త మహమూద్ మమ్దానీల కుమారుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ నగర మేయర్ గా ఎన్నికయ్యారు. ఉగాండాలో జన్మించి, కొంతకాలం దక్షిణాఫ్రికాలో నివసించిన అతను ఏడు సంవత్సరాల వయస్సులో యునైటెడ్ స్టేట్స్ కు వలస వచ్చి న్యూయార్క్ నగరంలో కుటుంబంతో స్థిరపడ్డాడు. బ్రోంక్స్ హై స్కూల్ ఆఫ్ సైన్స్ నుండి పట్టభద్రుడైన తరువాత, మమ్దానీ బౌడోయిన్ కళాశాల నుండి ఆఫ్రికానా స్టడీస్ లో బ్యాచిలర్ డిగ్రీ పొందాడు. రాజకీయాల్లోకి రాకముందు హౌసింగ్ కౌన్సిలర్, హిప్‌హాప్ సంగీతకారుడిగా పనిచేశాడు. నాలుగు సార్లు న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన అరవెల్లా సిమోటాస్ను ఓడించిన తరువాత, 2020లో న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీకి మొదటిసారిగా ఎన్నికయ్యాడు, అప్పటి నుండి ఎటువంటి వ్యతిరేకత లేకుండా తిరిగి ఎన్నికయ్యాడు.2024లో, 2025 మేయర్ ఎన్నికలలో న్యూయార్క్ నగర మేయర్ కోసం తన అభ్యర్థిత్వాన్ని మమ్దానీ ప్రకటించాడు. అతని ప్రచార వేదికలో ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా పిల్లల సంరక్షణ, నగర యాజమాన్యంలోని కిరాణా దుకాణాలు, అద్దెస్థిరీకరించిన ఇల్లులు, అద్దె ఫ్రీజ్, సరసమైన సామాజిక గృహ యూనిట్లను నిర్మించడం వంటివి ఉన్నాయి. అతను ఇజ్రాయెల్ యొక్క విమర్శకుడు. డెమొక్రాటిక్ ప్రాథమిక ప్రచారం సమయంలో, బెర్నీ సాండర్స్, అలెగ్జాండ్రియా ఒకాసియో కోర్టెజ్ సహా ప్రముఖ ప్రగతిశీల రాజకీయ నాయకుల నుండి మమ్దానీ అనేక ఆమోదాలను అందుకున్నాడు. జూన్ 24, 2025 ప్రాథమిక ఎన్నికలలో, ఆండ్రూ క్యూమో ఓడిపోవడంతో జోహ్రాన్ మమ్దానీ డెమొక్రాటిక్ అభ్యర్థిగా ప్రతిపాదించబడి, మేయర్ గా గెలిచాడు.

- దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్న కాలనీవాసులు
- భారీ ర్యాలీలు... ప్లకార్డులతో ప్రదర్శనలు

# హైడ్రా పనులకు నీరాజనం




హైదరాబాద్, నవంబర్ 05 (భారత శక్తి): హైడ్రాపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని కాలనీ, బస్తీవాసులు తిప్పి కొడుతున్నారు. పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజానీకం గొంతుగా మారిన హైడ్రాకు నగర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్లకార్డులు చేత పట్టుకుని హైడ్రా జిందాబాద్ అంటూ నినదిస్తున్నారు. మంగళవారం అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట చెంత వాకింగ్ చేసిన వారు హైడ్రా పనులను కీర్తిస్తే.. బుధవారం మణికొండ మర్రి చెట్టువద్ద దాదాపు 15 కాలనీల వారు ర్యాలీ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీలో రూ.వెయ్యి కోట్లకు పైగా విలువైన పార్కులను కాపాడి నగర ప్రజలకు ప్రాణ వాయువును అందించారంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. నెక్నాంపూర్ విలేజ్, తిరుమల హిల్స్ నుంచి చిన్నా పెద్ద వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఖాజాగూడ ప్రశాంతి హిల్స్‌లో హైడ్రా కాపాడిన పార్కుల్లో మొక్కలు నాటారు. కొండాపూర్ లోని రాఘవేంద్ర కాలనీలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ కాలనీలో 4300 గజాల ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడారంటూ ర్యాలీ నిర్వహించారు. అలాగే రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కును కాపాడినందుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.

**నినాదాలతో నిలదీత..**

ఒకరిద్దరి స్వార్థ ప్రయోజనాలకోసం వందల మంది నష్టపోవాలా...? హైడ్రాతో లక్షలాది మందికి న్యాయం జరిగిందంటూ అభినందించారు. కొంతమంది ధనదాహంతో కబ్జాలు చేసి రూ. కోట్లు గడించాలని చూసేవారి ఆటలు ఇక చెల్లవని హైడ్రా నిరూపించింది. హైడ్రా లేకుంటే ఈ పార్కులు కాపాడగలిగే వాళ్లమా, చెరువులు కబ్జాలు కాకుండా చూడగలమా అంటూ నినదించారు. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా వర్షాలు పడితే.. వరద కష్టాలు లేకుండా చేసింది హైడ్రా అంటూ కీర్తించారు. దశాబ్ద కాలంగా పేరుకుపోయిన పూడికను తొలగించడంతో నగరంలోని నాలాల ద్వారా వరద నీరు సాఫీగా సాగిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వర్షం వస్తే వరుణిడితో సమానంగా పోటీపడి రహదారులపై కాపుకాసి వరదకష్టాలు తీర్చిన హైడ్రా ఉండాల్సిందే అంటూ నినదించారు. ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడి నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన హైడ్రా అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వరదలు లేని నగరం హైడ్రాతోనే సాధ్యం అంటూ నినదించారు.కబ్జాదారుల విధ్వంసం ఆగాలంటే హైడ్రా ఉండాల్సిందే..ఆపద ఏదైన హైడ్రా ఆపన్న హస్తం అంటూ చిన్నా పెద్దా కొనియాడారు.

**దుష్ప్రచారం తగదు..**

హైడ్రాపై దుష్ప్రచారం తగదని పలువురు ఈ సందర్భంగా హితవు పలికారు. కొంతమంది స్వార్థానికి అందరూ బలి కావద్దని అన్నారు. ఇటీవల పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని హాఫీజ్ బాబా నగర్లో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. రహదారి విస్తరణలో భాగంగా ఇప్పటికే ఆ మార్గంలో ఉన్న భవనాలకు నష్టపరిహారం కూడా చెల్లించడమైంది. రహదారి విస్తరణతో పాటు నాలా పనుల వల్ల అర్నా గ్రామర్ స్కూల్ బిల్డింగ్ ను జిహెచ్ఎంసి తొలగించింది. దీనిని కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడాన్ని కూడా పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పని చేస్తున్న విషయం పలు సందర్భాల్లో నిరూపితమైందని పేర్కొన్నారు. దశాబ్దాల సమస్యలను గంటల్లో రోజుల్లో పరిష్కరించే సత్తా ఉన్న హైడ్రాకు మేమంతా అండగా ఉన్నామని.. నగర ప్రజలు ఇప్పటికే హైడ్రాతో కలిసి పని చేస్తున్నారని పలువురు తెలిపారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.